కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 26, సెప్టెంబర్ 2026 — 16 పేజీలు



16లో

మొక్కలు నాటుడు మా డ్యూటీ
నరకుడు మీ ఇష్టం !





బిఆర్ఎస్ పార్టీ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన వారిలో

దానం నాగేందర్ – ఖైరతాబాద్, కడియం శ్రీహరి – స్టేషన్ ఘన్‌పూర్, తెల్లం వెంకట్రావు – భద్రాచలం, పోచారం శ్రీనివాస్‌రెడ్డి – బాన్సువాడ, డాక్టర్ సంజయ్ కుమార్ – జగిత్యాల. కాలే యాదయ్య – చేవెళ్ల, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి – గద్వాల టి. ప్రకాశ్ గౌడ్ – రాజేంద్రనగర్, అరికెపూడి గాంధీ – శేరిలింగంపల్లి, గూడెం మహిపాల్‌రెడ్డి – పటాన్‌చెర్వు..

- ఎమ్మెల్యే సంజయ్‌పై మళ్లీ చర్చ!
- పోచారం, సంజయ్ సహా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై ఆసక్తి
- స్పీకర్ నిర్ణయాలకు బీఆర్ఎస్ సవాల్
- దానం అనర్హతను సుప్రీంకోర్టు సమర్థించడం
- 9 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలలో పెరిగిన ఉత్కం
- ఏమి జరుగుతుందోనని పిరాయింపు ఎమ్మెల్యేలలో గుబులు

2లో

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త: పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై హైకోర్టు ఇచ్చిన అనర్హత తీర్పును సుప్రీంకోర్టు సమర్థించడంతో రాష్ట్ర రాజకీయాల్లో ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఇదే క్రమంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డితో పాటు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ వ్యవహారంపైనా చర్చ మొదలైంది. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున గెలిచిన సంజయ్‌కుమార్ అనంతరం కాంగ్రెస్‌తో సన్నిహితంగా కొనసాగుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఆయనపై దాఖలైన అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కొట్టివేశారు. అయితే ఈ నిర్ణయాన్ని బీఆర్ఎస్ నేతలు హైకోర్టులో సవాల్ చేశారు.

కొత్త ఖర్చులకు జై..
పాత లెక్కలకు నై

- రూ.35 లక్షల మొక్కల లెక్కేది?
- వాహనాలు మూలన.. కొత్త ఖర్చులెందుకు?
- పెండింగ్ తీర్మానాలపై చర్యలేవి?
- ప్రజా అవసరాలకే నిధులా?

2లో



గోదావరిఖని,ప్రభాత వార్త: గతంలో కేటాయించిన నిధులతో చేపట్టిన పనుల ఫలితం ఏమిటి? పూర్తయిన పనుల పరిస్థితి ఎలా ఉంది? పెండిం గ్‌లో ఉన్న తీర్మానాలెన్ని? నిరుపయోగంగా ఉన్న కార్పొరేషన్ వాహనాలను తిరిగి వినియోగంలోకి తీసుకురావచ్చా? కొత్తగా కోట్ల రూపాయల ప్రతిపా దనలు తెస్తున్నప్పుడు ఈ ప్రశ్నలకు సమాధానాలు అవసరం లేదా? రామ గుండం నగరపాలక సంస్థ రెండో సాధారణ సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలు ఇప్పుడు కార్పొరేషన్ ఆర్థిక నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతు న్నాయి. కొత్త ప్రతిపాదనలకు ఆమోదం తెలపడంతోపాటు గత ఖర్చులపై సమీక్ష, పనుల ఫలితాలపై అంచనా, పెండింగ్ తీర్మానాల అమలుపై స్పష్టత ఉండాలన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి
పకడ్బందీ ఏర్పాట్లు..

- చిన్నపాటి లోపానికీ తావులేకుండా ఏర్పాట్లు..
- అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి
- ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి..
- కార్యక్రమం ఆదర్శంగా నిలవాలి
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

2లో



కరీంనగర్, ప్రభాతవార్త : ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీద జరగనున్న కరీంనగర్ జిల్లా నూతన కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణలో ఎక్కడా చిన్నపాటి లోపానికీ తావులేకుండా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.భవనాన్ని పరిశీలించిన కలెక్టర్,శుక్రవారం రాత్రి నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. శ్రీనివాస్‌రెడ్డితో పాటు పలువురు అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు.

కొత్త ఖర్చులకు జై.. పాత లెక్కలకు నై

రూ.35 లక్షల మొక్కల లెక్కేది?

వాహనాలు మూలన.. కొత్త ఖర్చులెందుకు?

పెండింగ్ తీర్మానాలపై చర్యలేవి?

ప్రజా అవసరాలకే నిధులా?

గోదావరిఖని,ప్రభాత వార్త: గతంలో కేటాయించిన నిధులతో చేపట్టిన పనుల ఫలితం ఏమిటి? పూర్తయిన పనుల పరిస్థితి ఎలా ఉంది? పెండిం గ్‌లో ఉన్న తీర్మానాలెన్ని? నిరుపయోగంగా ఉన్న కార్పొరేషన్ వాహనాలను తిరిగి వినియోగంలోకి తీసుకురావచ్చా? కొత్తగా కోట్ల రూపాయల ప్రతిపా దనలు తెస్తున్నప్పుడు ఈ ప్రశ్నలకు సమాధానాలు అవసరం లేదా? రామ గుండం నగరపాలక సంస్థ రెండో సాధారణ సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలు ఇప్పుడు కార్పొరేషన్ ఆర్థిక నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తుతు న్నాయి. కొత్త ప్రతిపాదనలకు ఆమోదం తెలపడంతోపాటు గత ఖర్చులపై సమీక్ష, పనుల ఫలితాలపై అంచనా, పెండింగ్ తీర్మానాల అమలుపై స్పష్టత ఉండాలన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

పాత ఖర్చు.. కొత్త ప్రతిపాదన.....

వన మహోత్సవం పేరుతో రూ.64 లక్షల కేటాయింపు ప్రతిపాదనపై గతంలో పట్టణ ప్రణాళిక నిధుల నుంచి ఖర్చు చేసిన రూ.35 లక్షల పరిస్థితి ఏమిటన్న ప్రశ్న ముందుకొచ్చింది. ఆ నిధులతో నాటిన మొక్కల్లో ఎన్ని బతికాయి? ఎన్ని ఎండిపోయాయి? వాటి సంరక్షణకు తీసుకున్న చర్యలేంటి? ఖర్చు చేసిన మొత్తానికి అనుగుణంగా ఫలితం వచ్చిందా? అనే అంశాలను ముందుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని సూచించారు. గత ఖర్చుపై సమీక్ష లేకుండానే మళ్లీ భారీ మొత్తాన్ని కేటాయించడం సమంజసమా అన్నది కౌన్సిల్ పరిశీలించాల్సిన అంశంగా మారింది.

అవసరాలకా.. అలంకరణకా?....

సద్దుల బతుకమ్మ సందర్భంగా లైట్ల ఏర్పాటుకు రూ.22 లక్షలు కేటాయించే ప్రతిపాదనపైనా ప్రశ్నలు వచ్చాయి. తాత్కాలిక ఏర్పాట్లకు భారీగా ఖర్చు చేయడం కంటే అదే మొత్తంతో శాశ్వత విద్యుత్ మోలిక సదుపాయాలను మెరుగుపర్చే అవకాశం ఉందా అన్నది పరిశీలించాల్సి ఉంది. పవర్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో ఒప్పందానికి సంబంధించి కార్పొరేషన్‌పై పడే ఆర్థిక భారం ఎం? దీర్ఘకాలంలో ఆ చెల్లింపులతో కలిగే ప్రయోజనం ఏమిటి? ప్రత్యామ్నాయంగా కార్పొరేషన్ విద్యుత్ విభాగాన్ని బలోపేతం చేస్తే ఖర్చు తగ్గుతుందా? అనే అంశాలపై సమగ్ర లెక్కలు అవసరమని సూచించారు.

ప్రజా పనులపై ప్రాధాన్యమేదీ?....

41వ డివిజన్‌లో దెబ్బతిన్న సీసీ రోడ్లు, ప్రధాన నాలా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ప్రస్తావించారు. నాలా సర్వే నిర్వహించి అవసరమైన చోట్ల ప్యాచ్‌వర్క్ చేపట్టడం, అందుబాటులో ఉన్న సుమారు పది గుంటల స్థలంలో మహిళా భవన్ నిర్మాణాన్ని పరిశీలించాలని కోరారు. మరోవైపు అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పనులకు డీపీఆర్‌లను కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగంతోనే రూపొందిస్తే కన్సల్టెన్సీ వ్యయం తగ్గే అవకాశం ఉందని సూచించారు. ఇంకుడు గుంతలకు రూ.60 లక్షలు కేటాయించే ముందు కార్పొరేషన్ కార్యాలయ పరిసరాల్లోనే నీటి వృథాను అరికట్టే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు

లెక్కలు చెప్పాల్సిందే..

కార్పొరేషన్ కార్యాలయం వెనుక నిరుపయోగంగా ఉన్న వాహనాలపై సాంకేతిక బృందంతో పరిశీలన నిర్వహించి, మరమ్మతులకు అయ్యే వ్యయం, తిరిగి వినియోగంలోకి తీసుకురాగల వాహనాల వివరాలతో అంచనాలు రూపొందించాలని సూచించారు. గత సమావేశాల మినిట్స్, సభ్యులు ప్రస్తావించిన సమస్యలు, వాటిపై అధికారులు తీసుకున్న చర్యలు, పూర్తయి నవి-పెండింగ్‌లో ఉన్న వాటి వివరాలను కౌన్సిల్ ముందు ఉంచాలని కోరారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల పురోగతి, నాణ్యత, ఫిర్యాదులపై తీసు కున్న చర్యల వివరాలు కూడా వెల్లడించాలన్న డిమాండ్ వచ్చింది. కార్పొరేటర్లకు మొబైల్ ఫోన్ల కోసం ప్రతిపాదించిన రూ.30 లక్షలను ఇతర ప్రజాప్రయోజనాలకు మళ్లించే అవకాశాన్ని పరిశీలించాలని సూచించారు. మొత్తంగా కొత్త నిధుల కేటాయింపులకంటే ముందు పాత ఖర్చుల ఫలితం, పనుల నాణ్యత, పెండింగ్ తీర్మానాల అమలు, కార్పొరేషన్ ఆస్తుల వినియోగంపై స్పష్టమైన లెక్కలు బయటకు రావాల్సిన అవసరం కనిపిస్తోంది.

ప్రజాధనం సద్వినియోగం కావాలి

కొత్త పనులకు నిధులు కేటాయించే ముందు గతంలో ఖర్చు చేసిన నిధులతో చేపట్టిన పనుల పరిస్థితిని సమీక్షించాలని సీపీఐ ఫ్లోర్ లీడర్ మార్కాపురి సూర్య కోరారు. వన మహోత్సవం కోసం గతంలో కేటాయించిన రూ.35 లక్షల వినియోగం, మొక్కల పరిస్థితిపై సమగ్ర పరిశీలన చేసిన తర్వాతే మరో రూ.64 లక్షల ప్రతిపాదనను పరిశీలించాలని అన్నారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా లైట్ల కోసం రూ.22 లక్షలు ఖర్చు చేయడం కంటే శాశ్వత విద్యుత్ సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

మార్కాపూర్ సూర్య



కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

చిన్నపాటి లోపానికీ తావులేకుండా ఏర్పాట్లు..

అధికారులంతా సమన్వయంతో పనిచేయాలి

ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలి..

కార్యక్రమం ఆదర్శంగా నిలవాలి : జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

మొదటిపేజీ తరువాయి

కలెక్టర్ చాంబర్, సమావేశ మందిరం, అదనపు కలెక్టర్ల చాంబర్లు, మంత్రుల సమీక్ష సమావేశాల కోసం ఏర్పాటు చేసిన హాళ్లు, ఇతర గదులను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు.పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవంనూతన కలెక్టరేట్ భవనాన్ని అత్యంత సుందరంగా అలంకరించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి అంశాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని పేర్కొన్నారు.ప్రోటోకాల్‌కు ప్రాధాన్యంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పోలీసు అధికా రులు, ఇతర ఉన్నతాధికారుల పర్యటన నేపథ్యంలో ప్రోటోకా ల్‌ను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. వారికి స్వాగ తం పలకడంతో పాటు కార్యక్ర మం పూర్తయ్యే వరకు సమన్వ యం చేసేందుకు లైజనింగ్ అధికా రులను ఏర్పాటు చేయాలని సూ చించారు. అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమ ర్థంగా నిర్వర్తించాలని తెలిపారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ఏర్పాట్లు కలెక్టరేట్ ప్రారంభోత్సవంతో పాటు తెలం గాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్ర మానికి సంబంధించి కూడా పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూ చించారు. వేదిక, ప్రెస్ గ్యాలరీ, అతిథులు, ప్రజలు, మీడియాకు అవసరమైన ఇతర సదుపాయాల విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సమా వేశ మందిరంలో మంత్రులు, ఎమ్మె ల్యేలు, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికా రులు కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచిం చారు. కార్యక్రమం నిర్వహణలో చివరి నిమిషంలో ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా ప్రతి అంశాన్ని ముందుగానే పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ భవన ప్రారంభో త్సవం ఘనంగా, సమర్థవంతంగా జరిగేలా అధికారులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్వో స్వామి, ఆర్డీవో షర్మిల, ఏవో సుధాకర్, ఆర్‌అండ్‌బీ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR TGHB COMPLEX, 1ST FLOOR M.J MARKET CIRCLE AT HYDERABAD.

ABR.CF.NO H D. 381 OF 2025.

Between:-

M/S Margadarsi Chit Fund Private Limited, Hyderabad Branch, Rep By Its Foreman/ Branch Manager.

...Petitioner/Disputant

And

Mr. Badugu Prasad & Others

...Respondents/Opponents.

1. Mr.Badugu Prasad S/o Mr.Late B. Rajaiah, A/A 46 Yrs, W/As: U D R I, Emp Code: 1549344, O/o Karimnagar Municipal Corporation, Bus Stand Road , Sai Nagar, Karimnagar-505001. R/o H.No. 3-4-113/1, Chintakuntawada, Jagtial, Jagital Dist-505462. Mob No. 8919044157.

2. Mr.Chimala Gnaneshwar S/o Chimala Rajeshwar, A/A 28 Yrs, W/as: Cashier/ Shroff, Emp Code: 0456687, O/o Municipal Council Nirmal, Nirmal Dist-504106. R/o H.No.5-3-67, Near Hanuman Temple, Budhwarpet, Nirmal, Nirmal Dist-504106. Mob No. 9618288168, 9063843915.

3. Mr. Kathi Shekhar S/o Kathi Sayanna, A/A 42 Yrs, W/as: Junior Assistant, Emp Code: 1348033, O/o Municipal Council Nirmal, Nirmal Dist-504106. R/o H.No. 5-7-37, Harijanawada Budhwarpet, Nirmal, Nirmal Dist-504106. Mob No. 9849211316.

4. Mr.Bale Maruthi S/o Bale Bhoomaiah, A/A 34 Yrs, W/as: Sr. Asst/ Sr Accountant, Emp Code: 1552553, O/o Municipal Commissioner, Jagital Municipality, Jagital, Jagital Dist-505455. R/o H.No. 3-4-201, Chintha kuntawada, Jagital Jagital Dist-505327. Mob No. 9704807674.

Please take notice that the above Dispute is filed against you for Recovery of **Rs.8,24,447/-** (Eight Lakhs Twenty Four Thousand Four Hundred Forty Seven Only) and the same is posted to **07/10/2026** for your appearance before the Office of Deputy Registrar of Chits/Arbitrator, TGHB COMPLEX, 1ST FLOOR M.J MARKET CIRCLE at Hyderabad at 11:00 A.M. If you fail to attend the Office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte.

// By Order Of The Deputy Registrar Of Chits/Arbitrator //

FOREMAN BRANCH MANAGER FOR DISPUTANT COMPANY

దానం తీర్పుతో.. ఫిరాయింపు ఎమ్మెల్యేలలో గుబులు

మొదటిపేజీ తరువాయి

అందులో దాన నాగేందర్ ను సుప్రీంకోర్టు ఎమ్మెల్యే పదవికి అనర్హతగా ప్రకటించడంతో 9 మంది ఎమ్మెల్యేలలో త్వరలో ఏం జరుగుతుందోనని గుబులు మొదలైంది. సంజయ్‌కు స్పీకర్ క్లీన్‌చిట్‌బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పార్టీ ఫిరాయించారని ఆరోపిస్తూ దాఖలైన అనర్హత పిటిషన్‌పై విచారణ జరిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ ఫిరాయింపునకు సరిపడా ఆధారాలు లేవని పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేశారు. తాను ఇప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేనని, పార్టీ సభ్యత్వం కొనసాగుతోందని సంజయ్‌కుమార్ సైతం అప్పట్లో స్పష్టం చేశారు. అయితే సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తున్నానని ఆయన వెల్లడించారు. ఈ వైఖరిపైనే రాజకీయంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.హైకోర్టులో ప్రయింపు ఎమ్మెల్యేలపై సవాల్‌స్పీకర్ నిర్ణయంతో వ్యవహారం ముగిసినట్లు కనిపించినప్పటికీ బీఆర్ఎస్ వెనక్కి తగ్గలేదు. స్పీకర్ అనర్హత పిటిషన్లను కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుల విచారణలో స్పీకర్ ఉత్తర్వులను, ఎమ్మెల్యేల వివరణలను కోర్టు పరిశీలిస్తోంది. 2026 జూన్‌లో కూడా హైకోర్టు సంబంధిత ఎమ్మెల్యేలు తమ కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని గడువు ఇచ్చింది.దానం కేసుతో మారిన పరిణామందానం నాగేందర్ వ్యవహారంలో మాత్రం పరిణామం కీలక మలుపు తిరిగింది. బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన దానం కాంగ్రెస్‌లో చేరడంతో పాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం అనర్హత పిటిషన్‌లో ప్రధాన అంశంగా మారింది. సెప్టెంబరు 18న హైకోర్టు స్పీకర్ ఉత్తర్వును పక్కనపెట్టి దానం ఎమ్మెల్యే పదవిని రద్దు చేసింది. ఆయన సభ్యత్వం 2024 ఏప్రిల్ 23 నుంచే రద్దయినట్లు కోర్టు పేర్కొంది.తాజాగా సెప్టెంబరు 24న సుప్రీంకోర్టు సైతం హైకోర్టు తీర్పును సమర్థించింది. దీంతో పార్టీ ఫిరాయింపుల కేసుల్లో స్పీకర్ నిర్ణయాలపై న్యాయస్థానాల జోక్యం అంశం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.జగిత్యాలలో ఆసక్తికర చద్దానం కేసులో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కేసు పరిస్థితిపై స్థానికంగా చర్చ జరుగుతోంది. అయితే దానం నాగేందర్ కేసులో లోక్‌సభ ఎన్నికల్లో మరో పార్టీ తరఫున పోటీ చేసిన అంశం కీలక ఆధారంగా మారగా.. సంజయ్‌కుమార్ కేసులో అలాంటి పరిణామం ఉందని చెప్పడానికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధారాలు లేవు. అందువల్ల రెండు కేసులను పూర్తిగా ఒకే కోణంలో చూడలేమన్న అభిప్రాయాలు కూడా ఉన్నాయి.అయితే స్పీకర్ ఇచ్చిన నిర్ణయాన్ని బీఆర్ఎస్ హైకోర్టులో సవాల్ చేయడం, రాష్ట్రవ్యాప్తంగా ఇంకో తొమ్మిది మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై న్యాయపోరాటం కొనసాగుతుండటంతో సంజయ్‌కుమార్ వ్యవహారం భవిష్యత్తులో ఏ మలుపు తిరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది.పోచారం.. సంజయ్.. ఎవరి దారి ఎలా?బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి విషయంలోనూ స్పీకర్ విచారణలో పార్టీ ఫిరాయింపునకు సంబంధించిన ఆధారాలపై వాదనలు జరిగాయి. ఇదే తరహాలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ వ్యవహారంలోనూ స్పీకర్ ముందు విచారణ అనంతరం అనర్హత పిటిషన్ కొట్టివేయబడింది. దీంతో దానం కేసులో వచ్చిన తాజా న్యాయ పరిణామాలు ఈ ఇద్దరు ఎమ్మెల్యేల అంశంపైనా రాజకీయ వర్గాల్లో చర్చకు కారణమయ్యాయి.అయితే ప్రతి ఎమ్మెల్యేపై ఉన్న కేసులో వాస్తవాలు, సమర్పించిన ఆధారాలు, పార్టీ మారినట్లు నిరూపించే అంశాలు వేర్వేరుగా ఉంటాయని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తున్న వర్గాలు చెబుతున్నాయి. దీంతో రానున్న రోజుల్లో హైకోర్టు విచారణలో ఏ అంశాలు కీలకంగా మారతాయన్నదే ఆసక్తిగా మారింది. త్వరలో మరికొన్ని వికెట్లు పడతాయి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. బి ఆర్ ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి రాయించిన ఎమ్మెల్యేలు ఒక్కొక్క వికటి త్వరలో పడబోతుందని ఇప్పటికే దానం నాగేందర్ వికెట్ పడ్డదని మాజీ మంత్రి కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తున్నారు. సుప్రీంకోర్టు దానం నాగేందర్ ను ఎమ్మెల్యే పదవికి అనర్హతగా ప్రకటించడంతో 9 మంది ప్రయింపు ఎమ్మెల్యేలలో బోగులు మొదలు కావడంతో త్వరలో ఏం జరుగుతుంది, అనే అంశం లో పలువురు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న..

4000 పైన డబుల్ బెడ్ రూం ఇళ్ల పూర్తి చేశాం



జగిత్యాల నియోజకవర్గం అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తున్నాను అని జగిత్యాల నియోజక వర్గానికి అనేక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తున్నా నని రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నాలుగు వేల పైన డబుల్ బెడ్ రూమ్ లు పూర్తి చేశానని అలాగే మెడికల్ కళాశాల పనులు వేగంగా జరుగుతున్నాయని నియోజకవర్గంలో రోడ్లు తోపాటు ఇందిరమ్మ ఇల్లు తదితర అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి తెప్పించడంతోపాటు సంక్షేమ పథకాలు అర్హులకు అందజేస్తున్నామని పేర్కొన్నారు ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయమై కోర్టు నుండి ఎలాంటి తీర్పు వచ్చిన నియోజకవర్గ ప్రజలు నా వైపే ఉన్నారని నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలు గుర్తిస్తున్నారని పేర్కొన్నారు.

సంజయ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ **I, Dande Santhosh Kumar** S/o Narsaiah R/o H.No: 5-191/4, Govindupalle, Jagtial, Telangana, have changed my name to Dande Santhosh vide affidavit dated 21-09-2026 at Jagtial for all future purpose.

(Ro.No.25955)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

గుంత... చింత..

ప్రమాదంగా మారిన కాల్వర్టుల పై ఏర్పడ్డ గుంతలు..

అధికారులకు తెలిసిన పట్టించుకుని వైనం..

భయాందోళనలో వాహనదారులు



మానకొండూర్,ప్రభాతవార్త : మానకొండూరు నుండి వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి లింగాపూర్, వెల్ది గ్రామ సరిహద్దులో గల రెండు కాల్వర్టుల పై పడ్డ గుంతలు ప్రయాణికులకు ప్రమాదంగా మారిందని, రెండు మాసాలుగా ఆర్ అండ్ బి అధికారులకు పలుమార్లు విన్నవించిన అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. లింగాపూర్,వెల్ది రెండు గ్రామాల గ్రామ సరిహద్దులో గల ప్రధాన రహదారి కాల్వర్టుల పై పడ్డ గుంతలతో ప్రయాణం చేయాలంటే వాహనాదారులు భయాందోళన చెందు తున్నారు. ఈ రహదారిపై పడ్డ గుంతల్లో వెల్ది, వేగురుపల్లి గ్రామానికి చెందిన ఇద్దరూ ఇటీవల బైక్ పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. మరమ్మత్తులు చేపట్టాలని పలుమార్లు ఆర్ అండ్ బి అధికారులకు తెలిపినప్పటికీ ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గుంతలో పడి పెను ప్రమాదం జరగకముందే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. మండలంలో ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారా..? ఉంటే ప్రజా సమస్యలను ఎందుకు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుంతలో వాహనాదారులు బోల్తా పడి ఏదైనా నష్టం జరిగితే ఆర్ అండ్ బి అధికారులేదే బాధ్యత వహించాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రధాన రహదారిపై వేగురుపల్లి నుండి వెల్దివైపుగా కరీంనగర్ కు రోజు నిత్యం రాకపోకలు కొనసాగుతుంటాయి. ఇదే సమస్యపై మండల ఆర్ అండ్ బి అధికారి రాజశేఖర్ ను ప్రభాతవార్త వివరణ కోరగా రెండు చోట్ల కల్వర్టు ల పై గుంత లు పడి మూడు మాసాలవుతున్న మాట వాస్తవమేనని, మా దృష్టికి వాహనదారులు తీసుకువచ్చారని, త్వరలోనే మరమ్మత్తులు చేపడతామని తెలిపారు.

చిన్నారి హత్య కేసులో

నిందితుడికి జీవిత ఖైదు..

అత్యాచారం, హత్య కేసులో నేరం రుజువు.. ..

రూ.28 వేల జరిమానా ..

బాధిత కుటుంబానికి రూ.3 లక్షల పరిహారం ..

దర్యాప్తు బృందాన్ని అభినందించిన పోలీసు అధికారులు



సుల్తానాబాద్, ప్రభాతవార్త: ఆరేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడి, అనంతరం హత్య చేసిన కేసులో నిందితుడికి పెద్దపల్లి ప్రత్యేక న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. రూ.28 వేల జరిమానా చెల్లించాలని ఆదేశించింది. బాధిత బాలిక కుటుంబానికి రూ.3 లక్షల పరిహారం అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఆదేశించింది.రెండేళ్ల క్రితం ఘటన2024 జూన్ 13న రాత్రి సుల్తానాబాద్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంట్లో ఉన్న ఆరేళ్ల బాలికను నిందితుడు బయటకు తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. మరుసటి రోజు బాలిక మృతదేహాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సుల్తానాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.సాక్ష్యాలతో నేరం రుజువుదర్యాప్తులో పోలీసులు సీసీ కెమెరాల దృశ్యాలు, సాంకేతిక, భౌతిక ఆధారాలను సేకరించారు. నిందితుడిని అరెస్టు చేసి, కేసుకు సంబంధించిన కీలక సాక్ష్యాలను న్యాయస్థానంలో సమర్పించారు. సాక్షుల వాంగ్మూలాలు, ఇతర ఆధారాలతో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి కె. స్వప్నరాణి నిందితుడికి జీవిత ఖైదు, రూ.28 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.పోలీసులకు అభినందనలు డీసీపీ భూక్య రామ్‌రెడ్డి పర్యవేక్షణలో, ఏసీపీ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు జరిగింది. సమర్థవంతంగా పనిచేసిన సుల్తానాబాద్ సీఐ పొన్నమనేని రంజిత్‌రావు, పెద్దపల్లి సీఐ ప్రదీప్‌కుమార్, ఎస్సై చంద్రకుమార్, అశోక్‌రెడ్డి, కోర్టు కానిస్టేబుళ్లు పి.శ్రీనివాస్, కోటేశ్వర్, ఏసీపీ రైటర్ శ్రీనివాస్ తదితరులను ఉన్నతాధికారులు అభినందించారు.జర్నలిస్టు రమేష్‌కు నివాళిఇటీవల మృతిచెందిన స్థానిక సీనియర్ జర్నలిస్టు టీకే రమేష్‌కు డీసీపీ భూక్య రామ్‌రెడ్డి, ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ పొన్నమనేని రంజిత్‌రావు, ఎస్సై చంద్రకుమార్, పోలీసు సిబ్బంది, స్థానిక విలేకరులు నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపంగా కొద్దిసేపు మోనం పాటించారు.

చిన్నారిపై అఘాయిత్యం,

హత్య కేసు నిందితులకు జీవిత ఖైదు

సమర్థవంతంగా వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీందర్

అంకితభావం అభినందనీయంపెద్దపల్లి డీసీపీ బి. రాంరెడ్డిపబ్లిక్

ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్‌కు సన్మానం



పెద్దపల్లి, ప్రభాతవార్త: చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి అత్యంత పాశవికంగా హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు పడేలా అత్యంత సమర్థవంతంగా, పకడ్బందీ వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్ సేవలు ఎంతో ప్రశంసనీయమని పెద్దపల్లి డీసీపీ బి. రాంరెడ్డి కొనియాడారు. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశం అనంతరం ఈ కేసు విచారణలో కీలక భూమిక పోషించి, న్యాయస్థానంలో సాక్ష్యాధారాలను పకడ్బందీగా ప్రవేశపెట్టిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీందర్‌ను డీసీపీ ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, సమాజంలో సంచలనం సృష్టించిన ఇలాంటి క్రూరమైన నేరాలలో బాధితులకు సత్వర న్యాయం అందించడంలో పోలీసులతో పాటు ప్రాసిక్యూషన్ శాఖ కూడా అంతే బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీందర్ చూపిన అంకితభావం ఇందుకు చక్కటి ఉదాహరణ అని పేర్కొన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ అందించిన బలమైన వాదనల వల్లే నిందితుడికి కోర్టులో కఠిన శిక్ష పడిందని, ఇది చిన్నారులపై నేరాలకు పాల్పడే అసాంఘిక శక్తులకు ఒక బలమైన హెచ్చరికలా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి కేసుల్లో నిందితులకు శిక్ష పడటంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవీందర్ తెలంగాణ రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉండటాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ లు రంజిత్‌రావు,కొండపాక ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు చంద్రకుమార్, అశోక్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

73 ఏళ్ల వృద్ధ మహిళ అదృశ్యం



ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన 73 ఏళ్ల వృద్ధ మహిళ కొలుపుల ఐలమ్మ కనబడకుండా పోయినట్లు పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొలుపుల ఐలమ్మ ఈ నెల సెప్టెంబర్ 20న మధ్యాహ్నం 1 గంటల సమయంలో తన కుమార్తె జాన సులోచన ఇంటికి వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయల ుదేరింది. అయితే సాయంత్రం 6 గంటల వరకు ఇంటికి తిరిగి రాకపోవ డంతో కుటుంబ సభ్యులు జీలకుంట గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. కనబడ కుండా పోయిన ఐలమ్మ 5.3 అడుగుల ఎత్తు, తెలుపు రంగు, సాధారణ మైకట్టు, కోల ముఖంతో ఉంటారని పోలీసులు తెలిపారు. ఆమె స్కై బ్లూ/ నీలం రంగు చీర, బ్రౌన్/పసుపు రంగు జాకెట్ (బ్లౌజ్) ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు. ఐలమ్మ కుమారుడు కొలుపుల సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోత్కపల్లి ఎస్సై సనత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఐలమ్మ ఆచూకీ తెలిసిన వారు లేదా ఆమెకు సంబంధించిన ఏదైనా సమాచారం ఉన్న వారు వెంటనే పోత్కపల్లి పోలీసులను సంప్రదించాలని ఎస్సై కోరారు.

ఊటూర్‌లో వృద్ధుడి ఆత్మహత్య..



మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూరు మండలంలోని ఊటూరు గ్రామంలో నల్ల కంకారెడ్డి (85) అనే వృద్ధుడు ఒంటరి జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు శుక్రవారం తెలిపారు. ఊటూరు గ్రామానికి చెందిన కంకారెడ్డి కుటుంబ సభ్యుల మధ్య వస్తున్న గొడవలతో ఒంటరిగా ఉంటూ జీవిస్తు న్నాడు. దీంతో ఒంటరి జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు మానకొండూరు సిఐ శ్రీలత తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రిటైర్డ్ ఏఆర్ఎస్ఐ భార్య ఆత్మహత్య



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఓ మహిళ ఉరివేసు కుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కరీంనగర్ ॥ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంనగర్‌లో చోటుచేసు కుంది. పోలీసుల కథనం ప్రకారం.. రాంనగర్‌కు చెందిన రిటైర్డ్ ఏ ఆర్ ఎస్ ఐ కోడిముంజ శంకరయ్య భార్య లింగవ్వ (61) గత పదేళ్లుగా గుండె సమస్యలు, మధుమేహం, పైల్స్‌తో బాధపడు తోంది. శుక్రవారం ఉదయం భర్త బయటకు వెళ్లిన సమయంలో ఆమె ఇంట్లోని ఐరన్ పైపుకు చీరతో ఉరివేసుకుంది. గమనించిన కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అనారోగ్య బాధలు తాళలేకే తన భార్య ఆత్మహత్య చేసుకుందని భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు ॥ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కెనాల్‌లో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

కొత్తపల్లి సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త)

కొత్తపల్లి మండలం బందిపల్లి గ్రామానికి చెందిన తాండ్ర రుద్ర అనే యువకుడు మల్కాపూర్ క్రాస్ రోడ్డు వద్ద కెనాల్‌లో వినాయక విగ్రహ నిమజ్జనం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడిపోయాడు. కెనాల్‌లో నీటి ఉధృతి ఎక్కువగా ఉండటంతో రుద్ర నీటిలో కొట్టుకుపోయి గల్లంతయ్యాడు.యువకుడి ఆచూకీ కోసం అధికారులు, పోలీసులు, స్థానికులు, సిబ్బంది ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం ఎల్ఎండీ (లోయర్ మానేరు డ్యామ్) ప్రాంతంలో రుద్ర మృతదేహం లభ్యమైంది.విషయం తెలుసుకున్న కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని వెలికితీసే ప్రక్రియను మేయర్ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. పోలీసులు, స్థానికులు, సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని బయటకు తీసి, తదుపరి చర్యల కోసం ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మేయర్ వెంట డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం తదితరులు ఉన్నారు



నిర్మాణ పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలి

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండలంలోని రాజలింగంపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ నిర్మాణ పనుల పురోగతి, నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా భవన నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాజోజి చారి గ్రామంలోని ప్రధాన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీ కాలనీ నుంచి నూతన గ్రామపంచాయతీ కార్యాలయం వరకు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించి, ఇందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. సమస్యను పరిశీలించిన కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు సర్పంచ్ చారి తెలిపారు. అనంతరం భీమారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, మౌలిక వసతుల ఏర్పాటుపై వివరాలు తెలుసుకుని, చిన్నారులకు అనుకూలంగా, సురక్షితమైన వాతావరణం ఉండేలా పనులు పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో నాణ్యతకు



ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, పనుల్లో జాప్యం లేకుండా నిర్ణీత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ పర్యటనలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, భీమారం తహసీల్దార్ కోట వసంత, పంచాయతీరాజ్ ఈఈ, ఏఈ, ఎంపీఓ రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్లు , ఉపసర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతీ శిశు మందిరంలో సామూహిక వందే మాతర గీత ఆలాపన

కోరుట్ల, ప్రభాతవార్త :



విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ ఆధ్వర్యంలో నమామి భారతం పేరున యావత్ దేశ వ్యాప్తంగా వారి ఆధ్వర్యంలో సుమారు 33 లక్షల మంది విద్యార్థులతో నడుస్తున్న సుమారు 15 వేల పాఠశాలల ఆధ్వర్యంలో ఒకే సమయం ఒకే స్వరం ఒకే లయ తో కోటి మంది సంఖ్యతో సంపూర్ణ వందేమాతర గీతాలాపన చేయుటకు సంకల్పించిన నేపథ్యంలో కోరుట్ల లోని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాల లో సామూహిక వందే మాతర గీతాలాపన నిర్వహించడం జరిగింది. స్వతంత్ర సమర యోధులు శ్రీ బంకించంద్ర ఛటోపాధ్యా రచించిన వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భం పురస్కరించుకొని మన కోరుట్ల లోని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో దేశభక్తిని పెంపొందించే సత్ సంకల్పంతో దేశం కోసం ధర్మం కోసం మేముసైతం అనే నినాదంతో ప్రతిష్మాత్మకంగా వందేమాతర సామూహిక గానాలాపన కార్యక్రమం నిర్వహించారు. జరిగినది... ఈ కార్యక్రమంలో మన పాఠశాల ప్రబంధ కారిణి సభ్యులు డాక్టర్ వేముల రవి కిరణ్, వనపర్తి చంద్ర మోహన్, ఎలిమిల్ల మనోజ్ కుమార్, నీలి శ్రీనివాస్,కొత్త సందీప్, తాటికొండ విశాల్ మరియు సమితి సభ్యులు చెట్పెల్లి శంకర్, ముదిగొండ రాజేశం, పాఠశాల ప్రధానాచార్యులు గోపు వెంకటేష్, సహ ఆచార్యులు జుంబర్తి శంకరయ్య, పాఠశాల శ్రేయోభిలాషులు, పుర ప్రముఖులు, విద్యార్థులు, వారి తల్లి తండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

అంత్యోదయమే లక్ష్యం..

చివరి వ్యక్తి అభ్యున్నతే నిజమైన ప్రగతి

కోరుట్ల, ప్రభాతవార్త : దేశం కోసం ఆలోచించి.. సమాజం కోసం జీవించి.. అట్టడుగు వర్గాల అభ్యున్నతిని తన జీవిత ధ్యేయంగా మలుచుకున్న మహనీయుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ లు అన్నారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా కోరుట్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..సమాజంలోని చివరి వ్యక్తి ముఖంలో చిరునవ్వు కనిపించినప్పుడే దేశ అభివృద్ధికి సంపూర్ణ అర్థం" అనే అంత్యోదయ స్ఫూర్తితో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ సమాజంలోని ప్రతి ఒక్కరి అభ్యున్నతిని ఆకాంక్షించారని తెలిపారు. ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతాలు దేశ నిర్మాణానికి దిశానిర్దేశం చేసిన గొప్ప ఆలోచనా సంపద అని వారు పేర్కొన్నారు. మనిషి కేవలం ఆర్థిక అవసరాలతో మాత్రమే కాకుండా శరీరం, మనసు, బుద్ధి, ఆత్మతో కూడిన సమగ్ర వ్యక్తిత్వమని ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం తెలియజేస్తుందన్నారు. పేదలు, రైతులు, గ్రామీణులు, అణగారిన వర్గాలు, సమాజంలోని వెనుకబడిన ప్రజల జీవితాల్లో



వెలుగులు నింపడమే నిజమైన అభివృద్ధి అని పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి ఆలోచనలు చాటి చెబుతున్నాయన్నారు. అభివృద్ధి ఫలాలు కొందరికే పరిమితం కాకుండా.. చివరి వరుసలో ఉన్న నిరుపేదకు సైతం చేరినప్పుడే అంత్యోదయ లక్ష్యం సార్థకమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదవేని మహేష్ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్ మ్యకల గణేష్ ఉపాధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ నేమూరి విజయ్ కుమార్ కార్యదర్శిలు చెట్లపల్లి ఓం ప్రకాష్ నారవేని విజయ్ ఉరుమడ్ల చరణ్ దళిత మోర్చా అధ్యక్షులు బెక్కం అశోక్ తోట దుర్గ ప్రసాద్ ఈర్నాల స్వామి కైరం కైరంకొండ కిసాన్ ప్రసాద్ బిజెపి మరియు బీజేవైఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

పట్టణంలోని ప్రభుత్వ వంద పడకల ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వైద్య సిబ్బంది కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వేముల సునీత రాణి, డీడీవో డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య రంగంలో ఫార్మసిస్టుల పాత్ర అత్యంత కీలకమైందని కొనియాడారు. రోగులకు సరైన ఔషదాలు అందించడంలో ఫార్మసిస్టులు లేనిదే వైద్య వైద్య సేవలు సంపూర్ణం కావన్నారు. ఆసుపత్రిలో కాయకల్ప, ఎన్క్యూఏఎస్ ప్రమాణాలకు అనుగుణంగా స్టోర్స్, డిస్పెన్సరీని సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఫార్మసీ విభాగాన్ని ప్రత్యేకంగా వారు అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ ఫార్మసీ ఆఫీసర్ చిలువేరి ఉదయ్ ప్రసాద్, గైనకాలజీ స్పెషలిస్ట్, సివిల్ 5 సర్జన్ సర్జన్ డాక్టర్ సుధారాణి, ఆర్ఎంవో డాక్టర్ వినోద్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, వివిధ విభాగాల స్పెషలిస్ట్ డాక్టర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్లు, హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఆరోగ్యశ్రీ, ఐసిటీసీ, టీబీ విభాగాల సిబ్బంది, డీఈవోలు పాల్గొన్నారు



కోరుట్ల వార్త



సహజ సాగుతో రైతులకు ప్రయోజనం

మేడిపల్లి, ప్రభాతవార్త :



నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ పథకంలో భాగంగా మేడిపల్లి రైతు వేదికలో కృషి సఖీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఎన్ఎంఎన్ఎఫ్ క్లస్టర్‌కు ఇద్దరు చొప్పున కృషి సఖీలకు శిక్షణ ఇచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి వి.భాస్కర్ మాట్లాడుతూ ప్రకృతిలో లభించే ఆకులు, అమృతాలు, జీవ రసాయనాలను వినియోగించి సహజ సాగు చేయడం ద్వారా దిగుబడితో పాటు భూసారాన్ని కాపాడుకోవచ్చన్నారు. విచక్షణా రహితంగా రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటోందని తెలిపారు. సహజ సాగుతో నేల, నీరు, జీవవైవిధ్యాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ సుధాకర్, ఏవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఎండీ ఫాహిద్ అలీ, ఎస్ఎంఓ ప్రతినిధి సంపత్ లు పాల్గొన్నారు.

గ్లోబల్ హైట్స్ స్కూల్లో వందేమాతరం గీతాలాపన

కోరుట్ల, ప్రభాతవార్త :.



వందేమాతర గీతం రచించి 150సం,, పూర్తయిన సందర్భంగా మనహిందువుల పాఠశాల గ్లోబల్ హైట్స్ హై స్కూల్ , కల్లూర్ రోడ్ , కోరుట్ల పాఠశాల ఆవరణలో దేశభక్తికి పెంపొందించే సత్ సంకల్పంతో దేశం కోసం ధర్మం కోసం మేముసైతం అనే నినాదంతో ప్రతిష్మాత్మకంగా వందేమాతర సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ హైట్స్ కరస్పాండెంట్ గట్ల లక్ష్మీ, ప్రిన్సిపల్ రాజ శ్రీ, డైరెక్టర్ గట్ల ప్రకాశ్, శిశుమందిర్ పూర్వ విద్యార్థి పరిషత్ కన్వీనర్ మానుక రజినీ కాంత్, కో కన్వీనర్ కొండబత్తిని అమర్ నాథ్, జనసేన కోరుట్ల నియోజకవర్గ జిల్లా నాయకులు ఓడ్నాల రామారావ్ సౌజన్య , జగదీశ్వర్ , జగన్ , బీజేపీ నాయకులు నారవేణీ విజయ్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని కొండాపూర్ జిల్లాపరిషత్ హైస్కూల్ ను జిల్లా విద్యాధికారి కే. రాము శుక్రవారం సందర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి సూచించారు.మధ్యాన్న భోజనం, పరిసరాల పరిశుభ్రత ను పరిశీలించి, విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏంఈఓ ఆకుల లక్ష్మి నర్సయ్య, సర్పంచ్ సంజన శ్రీనువాస్ గౌడ్, హెచ్ఎం సత్తార్ ఖలీద్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనే లక్ష్యంగా చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లిలో ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్, ఇండస్ట్రీపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం సమీక్షత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్, ఇండస్ట్రీ, ఎంగేజ్‌మెంట్ అంశంపై వివిధ కంపెనీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, స్థానిక ఉపాధి ఉద్యోగాలు, అర్హతలు, శిక్షణ, జీతం శ్రేణి, ఆశించిన ఉద్యోగాల గురించి చర్చించారు. విద్యార్థులకు డేటా అనలిస్ట్ ప్లేస్‌మెంట్, శిక్షణ నిరుద్యోగులకు అందించాలని, ఉద్యోగ అవకాశాలు, జీతం, భవిష్యత్ అవకాశాలు, విద్యార్థుల అప్‌స్కిల్లింగ్ అవసరాలపై శిక్షణ పెంపొందించేలా నిరుద్యోగులకు ప్రత్యేక చొరవ కలిగి ఉండేలా టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణను అందించాలని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు సైతం ఉపాధి కల్పించేలా బ్యాంకింగ్ బేసిక్ లెవెల్స్, హెల్త్ కేర్ అసిస్టెంట్, పేషెంట్ కేర్ జాబ్స్, ప్రొడక్ట్ డిజైన్, రిటైల్ మార్కెట్లో సేల్స్ వంటి రంగాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని వెల్లడించారు. బాలికలు, మహిళల కోసం ప్రత్యేక గర్ల్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, ప్రమోషన్స్ కల్పించేలా ముప్పై రోజుల స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమాలను రూపకల్పన చేయాలని ఆదేశించారు. నియామక డ్రైవ్ నిర్వహించే సాధ్యసాధ్యాలపై చర్చించారు. అవగాహన కార్యక్రమం నిర్వహించి తగిన సంఖ్యలో యువత సిద్ధమయ్యాక డ్రైవ్ నిర్వహించాలని, సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. టాస్క్ ఇంటర్ ద్వారా ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించే అవకాశంపై చర్చించి, అవసరమైన బ్యాచ్, విద్యార్థుల ప్రొఫైల్, అర్హత, ఉపాధి అవకాశాలు, ఏర్పాటు, ఆసక్తిగల స్టార్టప్‌ల గురించి పలు సూచనలు చేశారు. అనం తరం పెద్దపల్లి టాస్క్ సెంటర్లో శిక్షణ పొంది ఐసీఐసీఐ బ్యాంక్ లో సీనియర్ ఆఫీసర్ గ్రేడ్‌లో రిలేషన్‌షిప్ మేనేజర్ ఉద్యోగం సాధించిన ముస్త్యాల మణిశ్రీని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జ్ కౌసల్య, వివిధ కంపెనీల ప్రతినిధులు శ్యామ్, హరిహర్, వంశీ, అర్జున్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలి

అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు

పెద్దపల్లి జిల్లా ప్రెస్‌క్లబ్‌లో ఏఐకేఎంఎస్ ప్రథమ జిల్లా మహాసభ, జిల్లా నూతన కమిటీ ఎన్నిక

పెద్దపల్లి, ప్రభాతవార్త: వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలని అఖిల భారత రైతు కూలి సంఘం నాయకులు పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏఐకేఎంఎస్ ప్రథమ జిల్లా మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు ఎల్. భీమన్న అధ్యక్షత వహించగా, ప్రారంభోపన్యాసకులుగా పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బొంకూర లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి బి. భాస్కర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు. రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా తీసుకొస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ రైతు సంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మహాసభలో రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వెల్తురు సదానందం, మంచిర్యాల జిల్లా ఐఎఫ్‌టీయూ నాయకుడు బి. సుధాకర్, ఐఎఫ్‌టీయూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు డి. లచ్చన్న, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే. విశ్వనాథ్ తదితరులు పాల్గొని ప్రసంగించి, రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. జిల్లా అధ్యక్షుడిగా ఎల్. భీమన్న, ఉపాధ్యక్షుడిగా ఎన్. మైపాల్, ప్రధాన కార్యదర్శిగా పోచం, సహాయ కార్యదర్శిగా పి. పోశం, కోశాధికారిగా దెబ్బట రాజలింగం ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా తిరుపతి, బి. చంద్రయ్యలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతుల సమస్యలపై పోరా టాలు నిర్వహిస్తూ హక్కుల సాధనకు కృషి చేస్తుందని నాయకులు తెలిపారు.

జిల్లాలోని 58 పాఠశాలల్లో ఏఐక్సెల్ ఏఐ కార్యక్రమం అమలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

కృత్రిమ మేధ ద్వారా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచాలని ఆదేశం

సమీకృత కలెక్టరేట్‌లో విద్యాశాఖ సమీక్షా సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోని 58 పాఠశాలల్లో ఏఐక్సెల్ ఏఐ కార్యక్రమం అమలవుతోందని, విద్యార్థుల్లో మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఏఐక్సెల్ (ఏఐ) కార్యక్రమం అమలుపై పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గత సంవత్సరం ఏఐక్సెల్ ఏఐ కార్యక్రమం అమలు చేసిన పాఠశాలల్లో విద్యార్థులు యాప్‌లో గడిపిన సగటు సమయం తక్కువగా ఉన్నట్లు గుర్తించామని, విద్యార్థులు ఏఐక్సెల్ ఏఐ ద్వారా క్రమం తప్పకుండా అభ్యసించేలా పాఠశాల స్థాయిలో ప్రత్యేక టైమ్‌టేబుల్ రూపొందించి సమర్థవంతంగా అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. గత సంవత్సరం ఏఐక్సెల్ ఏఐ కార్యక్రమం అమలు చేసిన పాఠశాలల పనితీరును సమీక్షించిన అనంతరం, ఈ విద్యా సంవత్సరంలో మరో 37 పాఠశాలలకు ఏఐక్సెల్ ఏఐ కార్యక్రమాన్ని విస్తరించినట్లు, ప్రస్తుతం జిల్లాలో మొత్తం 58 పాఠశాలల్లో ఏఐక్సెల్ ఏఐ కార్యక్రమం అమలు జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఏఐక్సెల్ ఏఐ కార్యక్రమాన్ని కేవలం యాప్ వినియోగానికి పరిమితం చేయకుండా, విద్యార్థుల నిజమైన అభ్యసన ఫలితాల మెరుగుదలకు ఉపయోగపడేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పి.ఎం. షేక్, డీఆర్‌పీఎస్, ఏఐక్సెల్ ఏఐ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించడంలో ఫార్మసిస్టుల సేవలు అభినందనీయం

పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఘనంగా ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించడంలో ఫార్మసిస్టుల సేవలు అభినందనీయమని పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర అధ్యక్షతన జిల్లా ఫార్మసిస్టుల బృందం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ముందుగా ఫార్మసిస్టుల దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి ఫార్మసీ ఆవశ్యకత గురించి మాట్లాడుతూ, ప్రతి ఫార్మసిస్టు తన ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించి ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడంలో ముందు వరుసలో ఉంటారు కాబట్టి వారి సేవలు అభినందనీయమైనవని, డాక్టర్ తర్వాత ప్రతి వ్యాధిగ్రస్తుని జీవితాన్ని కాపాడేది ఫార్మసిస్టే కాబట్టి ఫార్మసిస్టుగా గర్వపడాలని తెలిపినారు. అనంతరం ఫార్మసీ ఆఫీసర్ల బృందం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుధాకర్ రెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ లక్ష్మీ భవాని, డాక్టర్ సంజనేష్ కుమార్, ఫార్మసీ ఆఫీసర్లు రజిత, అరుణ, సదా శంకర్, ప్రభాకర్ వారి బృందము, ఆరోగ్య విద్యా బోధకులు మధుసూదన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన అప్పన్నపేట పాఠశాల విద్యార్థి

షాట్‌పుట్‌లో స్వర్ణ పతకం సాధించి... రాష్ట్రస్థాయికి అర్హత



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట పాఠశాల విద్యార్థి దామ రవితేజ ఎంపికయ్యాడు. అప్పన్నపేట జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి రవితేజ అథ్లెటిక్స్‌లో ప్రతిభ చాటాడు. అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో షాట్‌పుట్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించాడు. ఈ సందర్భంగా రవితేజను పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు అశోక్ మెమొంటో అందజేసి అభినందించారు. ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలోని జె ఎన్ ఎస్ స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో రవితేజ పాల్గొననున్నట్లు సురేందర్ తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేందుకు పాఠశాలలో ప్రోత్సాహం అందిస్తున్నామని ఆయన పేర్కొంటూ, రాష్ట్రస్థా యి పోటీల్లోనూ రవితేజ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. రవితేజను ఉపాధ్యాయులు పురుషోత్తం, కనక య్య, సారయ్య, శ్రీనివాస్, శ్రీదేవి, వాసంతి, సోనియా, జ్యోతి, పద్మ, సమీ, సుమిత్, సీఆర్‌పీ తిరుపతితో పాటు తోటి విద్యార్థులు అభినందించారు.

అట్టడుగు వర్గాల అభ్యున్నతికి దీన్ దయాళ్ ఉపాధ్యాయ చూపిన బాటలో నడవాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త: అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, దేశ స్వావలంబనకు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చూపిన బాటలో పునరంకితం కావాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ఏకాత్మ మానవతావాద ప్రవక్త, భారతీయ జనసంఘ్ మహారథి పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి (అంత్యోదయ దివస్) సందర్భంగా పెద్దపల్లి బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటానికి పెద్దపల్లి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, బీజేపీ పార్టీ నాయకులు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సమాజంలో చిట్టచివరి వ్యక్తి ఆర్థిక, సామాజిక వికాసం సాధించినప్పుడే దేశం నిజమైన స్వాతంత్ర్యం పొందినట్లు ప్రబోధించిన దార్శనికుడు దీన్ దయాళ్ అని కొనియాడారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం భారతీయ తత్వచింతనకు నిలువెత్తు నిదర్శనమని, నేడు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ కార్యాచరణకు ఆయన ఆలోచనా విధానమే పునాది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త ఈ నెల 30వ తేదీన బుధవారం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రాజన్న సిరిసిల్ల జిల్లాకు రానున్నారని, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఈ నెల 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రాక నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, అలాగే సిరిసిల్ల రగుడు బై పాస్ రోడ్ వద్ద ఉన్న మైదానంలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించను న్నారని తెలిపారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ట్రాఫిక్, బందోబస్తు, భద్రతా చర్యలు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లిలో ఘనంగా వనమహోత్సవం

జాతీయ రహదారి డివైడర్ల మధ్య మొక్కలు

నాటిన చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలో శుక్రవారం విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని జాతీయ రహదారి డివైడర్ల మధ్యలో 400 మొక్కలతో పాటు ఉర్దూ మీడియం హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించినప్పుడే భావి తరాలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించగలమన్నారు. మెట్‌పల్లి పట్టణాన్ని మరింత పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు మున్సిపల్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్ బొడ్ల ఆనంద్, బత్తుల నరేష్, అరిగెల అనూష, నాయకులు అరిగెల రాకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ నాయక్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ మెట్‌పల్లి డిపో ఐఎన్‌టీయూసీ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా వేణుగోపాల్ నియామకం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



టీజీఎస్ఆర్టీసీ మెట్‌పల్లి డిపో ఐఎన్‌టీయూసీ (ఎస్ డబ్ల్యూ యు) నూతన కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన ఐఎన్‌టీయూసీ మెట్‌పల్లి డిపో కమిటీకి అధ్యక్షుడిగా ఏ. వేణుగోపాల్, కార్యదర్శిగా ఎం. రమేష్‌గౌడ్, గ్యారేజీ కార్యదర్శిగా ఎం.డి.ఏ. అహ్మద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీ కార్యదర్శి జక్కుల మల్లేశం, రాష్ట్ర అధ్యక్షుడు అబ్రహం, రాష్ట్ర గ్యారేజీ కార్యదర్శి కలిముద్దీన్, జిల్లా అధ్యక్షుడు ఎన్.కె. రాజు, జిల్లా కార్యదర్శి పి.ఆర్. రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

మై భారత్ ఆధ్వర్యంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :

మెట్ పల్లి పట్టణంలోని సాహితీ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో మై భారత్ ఆధ్వర్యంలో శుక్రవారం దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి నగేష్ మాట్లాడుతూ.. దీన్‌దయాల్ ఉపాధ్యాయ ఏకాత్మత మానవతావాద సిద్ధాంతాన్ని దేశానికి అందించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. వ్యక్తి శీలం, సమరశీలం దేశానికి అవసర మన్నారు. కార్యక్రమంలో గన్నారపు అమృత్‌చారి, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



మల్లాపూర్ లో వినాయక లడ్డూ వేలం

25వేలకు దక్కించుకున్న వెంకటేశ్వర్-గౌతమి దంపతులు

మల్లాపూర్, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన గణేష్ నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. శ్రీ వాసవీమాత మందిరం ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక లడ్డూ వేలం పాటలో మొగిలిపేటకు చెందిన ర్యాగళ్ల వెంకటేశ్వర్-గౌతమి దంపతులు రూ. 25,116కు లడ్డూను వేలంపాటలో దక్కించుకున్నారు. అనంతరం యువకులు భక్తిగీతాలు, భజనలు, నృత్యాలతో సందడి చేస్తూ గణనాథుడిని నిమజ్జనం చేశారు. ఆదర్శ యూత్, పద్మశాలి రెడ్డి యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు సోమ అశ్వినకుమార్, శివ శ్రీనివాస్, శివరామ, రామకృష్ణ, సంతోష్, ఆంజనేయులు, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పోషకాహారంతోనే ఆరోగ్యకర సమాజం సాధ్యం ..సీడీపీవో పద్మ

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

పిల్లల ఎదుగుదలకు ,గర్భిణులు,బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాహారం ఎంతో అవసరమని, పోషకాహారం తోనే ఆరోగ్యకర సమాజం సాధ్యం అని సీడీపీవో తాళ్ల పద్మ అన్నారు. జాతీయ పోషణ్ మాసోత్సవంలో భాగంగా మండలంలోని విట్టంపేట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు,ప్రజలకు పోషకాహారం,



ఆరోగ్యంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిడిపివో పద్మ మాట్లాడుతూ..పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు,వారి ఎదుగుదలను అంగన్వాడీ టీచర్లు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని,గర్భిణులు,బాలింతలు సమతుల ఆహారం తీసుకోవాలని, స్థానికంగా లభించే ఆకుకూరలు,కూరగాయలు, పప్పుధా న్యాలు,పాలు, గుడ్లు వంటి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. హమారీ అంగన్‌వాడీ.. హమారీ జిమ్మేదారీ 2026 పోషణ్ మాసం ఇతివృత్తానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ అంగన్‌వాడీ కేంద్రాల కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని,అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం,బాలల సంరక్షణ,ఆరోగ్యం, బాల్యదశ అభివృద్ధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సిడిపివో తెలిపారు. అనంతరం పిల్లలకు సర్పంచ్ ఆరేళ్ళ లత చిరంజీవి పౌష్టికాహారం అందించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ షమీమ్ సుల్తాన,పంచాయతీ కార్యదర్శి ఆనంద్,అంగన్వాడి టీచర్లు సుశీల,ప్రమీల, ఆశ కార్యకర్త వాణి,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :

స్వర్గీయ పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మెట్ పల్లి లో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కృష్ణమాచారి మాట్లాడుతూ.. దేశానికి పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చేసిన సేవలను దేశ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోకల సత్యనారాయణ, తోపారపు రాజేందర్, అంబల్ల జగన్, అచ్చలింగం, గజ్జెల సుధాకర్, దొంతుల చిన్నయ్య, మండలోజు మనోహర్, నాంపల్లి ప్రకాష్, ఇల్లెందుల బంగ్లా శ్రీనివాస్, బొమ్మెన రామస్వామి, కొండ్లెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త



చెక్ బౌన్స్, బ్యాంక్ రికవరీ కేసులకు ప్రత్యేక లోక్ అదాలత్

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :



నవంబర్ 17న చెక్ బౌన్స్, బ్యాంక్ లోన్ రికవరీ కేసులకు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్ తెలిపారు. మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శుక్రవారం కోర్టు కాంప్లెక్స్‌లో న్యాయవాదులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. లోక్ అదాలత్‌కు సంబంధించిన కేసులను ఇరుపక్షాలు రాజీ చేసుకునేలా న్యాయవాదులు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా చెక్ బౌన్స్, బ్యాంక్ రికవరీ కేసుల్లో లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కౌన్సెలింగ్ అవసరమైన కేసుల్లో మధ్యవర్తిత్వ కేంద్రాన్ని, వారంట్ పెండింగ్ కేసుల్లో పోలీసుల సహాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ వినుకొండ మాధవి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రాంరెడ్డి, న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, కుమారం శ్రీనివాస్, గంద్ర ప్రవీణ్‌రావు, కోటగిరి వెంకటస్వామి, కంతి మోహన్‌రెడ్డి, వేముల సునీల్, పుప్పాల లింబాద్రి, జేడీ సుధాకర్, హరిభూషన్, గురిజెల గోపి, అండె సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

చేయూత, ఆసరా పెన్షన్ల ప్రక్రియ పరిశీలన

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



పట్టణంలోని 25వ వార్డులో చేయూత, ఆసరా పెన్షన్ దరఖాస్తుల అర్హత పరిశీలన ప్రక్రియను శుక్రవారం కౌన్సిలర్ ఆశ్ర ఫర్వీన్ జావిద్ పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా అవసరమైన ఆధారాలతో ప్రక్రియ పూర్తి చేయాలని వార్డు ఆఫీసర్ మధులతకు సూచించారు. దరఖాస్తుదారులు అధికారులు పరిశీలనకు వచ్చినప్పుడు అవసరమైన పత్రాలతో ఇంటి వద్ద అందుబాటులో ఉండాలని కోరారు.

సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఈ నెల 30వ తేదీన బుధవారం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రాజన్న సిరిసిల్ల జిల్లాకు రానున్నారని, పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఈ



నెల 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రాక నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, అలాగే సిరిసిల్ల రగుడు బై పాస్ రోడ్ వద్ద ఉన్న మైదానంలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించను న్నారని తెలిపారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులు ట్రాఫిక్, బందోబస్తు, భద్రతా చర్యలు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి ఆధ్వర్యములో పండిట్ దీన్ దయాళ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర చిత్రపటానికి పూలమాలలు వేసి శుక్ర వారం నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సొల్లక్రాంతి కుమార్ మాట్లాడుతూ దీన్‌దయాళ్ తన జీవితాన్ని దేశసేవకే అంకితం చేసి ఏకాత్మ మానవతావాదం అంత్యోదయ సిద్ధాంతాలను సమాజానికి అందించారని కొనియాడారు. సమాజంలోని చివరివ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలన్న ఆయన ఆశయాలకు అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వం ఉజ్వల, జనధన్,ప్రధానమంత్రి ఆవాస్ యోజన,స్వచ్ఛ భారత్,దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన వంటి పథకాల ద్వారా పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు.సబ్ కాసాత్ సబ్ కావికాస్ సబ్ కా విశ్వాస్ సబ్ కా ప్రయాస్ అనే స్ఫూర్తితో ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందేలా పనిచేయడమే దీన్‌దయాళ్ నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లరపు సంతోష్ రెడ్డి,మెరుగు అంజాగౌడ్, గోపి, జిల్లెళ్ళ మల్లేశం, బాధ నరేష్,కోల కృష్ణ,ధీటి సత్యం,మార్గాల వేణు గోపాల్, వినయ్, యాదగిరి,వినయ్,ఒరగంటి సత్యం,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సెస్ విచారణకు నెల గడువు కావాలి: ఛైర్మన్ చిక్కాల

నోటీసుల జారీ కక్షసాధింపు చర్యే

న్యాయపోరాటం చేస్తామని స్పష్టం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

సహకార శాఖ జారీ చేసిన నోటీసులపై పూర్తి వివరణ ఇచ్చేందుకు పాలకవర్గానికి నెల రోజుల గడువు ఇవ్వాలని సెస్ ఛైర్మన్ చిక్కాల రామారావు డిమాండ్ చేశారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సహకార చట్టంలోని 51, 55 సెక్షన్ల ప్రకారం ఈ నెల 25న విచారణకు హాజరుకావాలంటూ పాలక వర్గం, అధికారులతో కలిపి 36 మందికి సమన్లు జారీ చేయడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలోనే తాము వివరాలు అందిం చామని, సంబంధిత రికార్డులన్నీ శాఖ వద్దే ఉన్నా యని గుర్తుచేశారు. సమన్లలో పేర్కొన్న 11 అంశాలపై సమాధానాలు ఇచ్చేందుకు తగిన సమ యం అవసరమని, విచారణకు డీసీవో స్థాయి అధికారిని నియమించాల్సి ఉందని పేర్కొన్నారు. 2016 నాటి వ్యవహారంలో ప్రస్తుత పాలక వర్గాన్ని ఇరికించేలా వ్యవహరించడం ముమ్మాటికీ కక్షసాధింపేనని ఆరోపించారు.

ప్రజా ఆరోగ్య సేవలను మరింత పెంచాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

పీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలను అందించడానికి సిబ్బంది కృషి చేయాలనీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ పేర్కొన్నారు.వైద్య సేవలపై శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం,తల్లి,శిశు ఆరోగ్య సేవల గూర్చి సమీక్షించారు.అసంక్రమిత వ్యాధుల నియంత్రణ తదితర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును సమీక్షించారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో సంస్థాగత ప్రసవాల శాతం పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు, ఏఎన్ఎంలు,సూపర్‌వైజర్లు తమ పరిధిలోని గర్భిణులను ముందుగానే గుర్తించి,వారికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా అవగాహన కల్పించాలని సూచించారు.తల్లి,శిశు ఆరోగ్య సేవలను



సమర్థవంతంగా అందించడంతో పాటు, టీకాల కార్యక్రమాన్ని వంద శాతం లక్ష్యంతో అమలు చేయాలని తెలిపారు. మధుమేహం,రక్తపోటు తదితర వ్యాధులను ముందస్తుగా గుర్తించి, అవసరమైన వారికి నిరంతర చికిత్స అందిం చాలని సూచించారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ వైద్య సేవలను సమర్థవంతంగా వినియోగించుకునేలా ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు సంపత్ కుమార్,డాక్టరు రామకృష్ణ,మెడికల్ ఆఫీసర్ జీవన జ్యోతి,ఆశా నోడల్ అధికారి శాంత,పీహెచ్ఎన్ పూల ,ఎన్‌హెచ్ఎం డీడీఎం కార్తీక్,సిబ్బంది, ఏఎన్ఎంలు ,సూపర్‌వైజర్లు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు,ఆశా కార్యకర్తలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మానేరు తీరంలో వైభవంగా గణేశ్ నిమజ్జనం

ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్, ఎస్పీ

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మానేరు నది తీరంలో శుక్రవారం వినాయక నిమజ్జన మహో త్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసా గింది. కొండా లక్ష్మణ్ బాపూజీ చౌరస్తా సమీ పంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ ఛైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్స వాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ.. భక్తులకు, మండప నిర్వాహక ులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బారి కేడ్లు, విద్యుత్ దీపాలు, భారీ క్రేన్లు, నిరంతర పారిశుద్ధం, తాగునీరు, సీసీ కెమెరాల నిఘా వంటి అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. శోభాయాత్రను ఆధ్యాత్మిక



వాతావరణంలో ప్రశాంతంగా గంగమ్మ ఒడికి చేర్చాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతం గా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో 35వ వార్డు కౌన్సిలర్ బత్తుల రమేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మాజీ కౌన్సిలర్ అన్నారం లావణ్య శ్రీనివాస్ దంపతులు, పుర ప్రముఖులు, మున్సిపల్ అధికా రులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిర్దేశిత సమయానికి నిమజ్జనాలు పూర్తయ్యేలా చూడాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశి ంచారు. ఎస్పీ వెంట డీఎస్పీలు నాగేం ద్రచారి, వెంకటేశ్వర్లు,సీఐలు,ఆర్ఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బాహెరన్ దేశములో పెప్సి గణేష్ మండలి ఆధ్వర్యములో వినాయక నిమజ్జనం

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన బొందుగుల అభిలాష్ బహీరన్ దేశములో పెప్సి గణేష్ మండలి ఆధ్వర్యములో వినాయక నిమజ్జనాన్ని శుక్రవారం నిర్వహించారు.11 రోజుల



పాటు జరిగిన వినాయక ఉత్సవాల్లో లడ్డు వేలము పాటలో 70 వేలకి పలికి లడ్డూను దక్కిం చుకున్నారు.నిమజ్జనం వేడుకల్లో మండలి సభ్యు లు అశోక్,గంగాధర్,సురేష్,తిరుపతి,బాల కిషన్, శ్రీనివాస్, సతీష్, సుమన్, బాలు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



ముఖ్యమంత్రి సభ స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



ఈ నెల 30వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే తో కలిసి సభ నిర్వహించే ప్రదేశాన్ని, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు హాజరయ్యే క్రమంలో పట్టణంలోకి ప్రవేశించే మార్గాలు, ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా, చంద్రంపేట చౌరస్తా ప్రాంతాలను పరిశీలించి, ముఖ్యమంత్రి కాన్వాయ్ రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.భారీ సంఖ్యలో ప్రజలు సభకు హాజరయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో పార్కింగ్, ట్రాఫిక్, భద్రత, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ పరిశీలనలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు నూర దేవరాజు, గడ్డం నరసయ్య పాల్గొన్నారు

తంగళ్ళపల్లి మార్కండేయ దేవస్థానంలోని వినాయకుని లడ్డూకు రూ. 25116 వేలం

వేలం పాటలో లడ్డూను దక్కించుకున్న మచ్చ శ్రీనివాస్

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్లపల్లి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ దేవస్థానంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డు వేలం పాట కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది.గణనాథుడి ప్రసాదంగా భావించే లడ్డూను దక్కించుకోవడానికి భక్తులు పోటీపడ్డారు.అంతిమంగా రూ. 25116/ లకు లడ్డూను పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు మచ్చ శ్రీనివాస్ వేలంలో దక్కించుకున్నారు. ఆలయంలో గణనాథుని ముందు మచ్చ శ్రీనివాస్ కు శాలువా కప్పి,పద్మశాలి సంఘం సభ్యులు లడ్డు ప్రసాదాన్ని తలపై ఉంచి భక్తిపూర్వకంగా అప్పగించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర లక్ష్మీరాజం,పద్మశాలి సంఘం నాయకులు,భక్తులు పాల్గొన్నారు..

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రములో పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని బీజేపీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రఎ టానికి నివాళులు అర్పించారు.సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని అన్నారు.భారతీయ జనసంఘ్‌కు ఆయన అందించిన సేవలు,పార్టీ సిద్ధాంతాల నిర్మాణంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్,నాయకులు బత్తిని సాయగౌడ్,మామిడి హరీష్,పున్ని సంపత్,తిరుపతిరెడ్డి, బాలరాజు,ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి, పర్శరాములు,కార్తీక్ పాల్గొన్నారు.

పోషకాహారంతో బంగారు భవితకు బాటలు

అంగన్వాడీ కేంద్రాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి..

తల్లులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్..

తంగళ్లపల్లి,ప్రభాతవార్త..



పిల్లలకు సరైన పోషకాహారం క్రమం తప్పకుండా ఇవ్వడంతో వారి బంగారు భవితకు బాటలు వేయవచ్చని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.9వ పోషణ మాసం సందర్భంగా జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాసం సందర్భంగా మన అంగన్వాడీ మన బాధ్యత కింద ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా పోషణ మాసం ప్రాముఖ్యతను గర్భిణులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. పోషణ మాసం సందర్భంగా వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలు, బెల్లం, నువ్వులు, బాలామృతంతో సిద్ధం చేసిన ఆహార పదార్థాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం 10 నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించాలని,కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ తదితర అంశాలపై స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు.జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రతి నెలా తల్లిదండ్రులు బాధ్యతగా ఆరేళ్లలోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకెళ్లాలని వారి ఎత్తు, బరువు నమోదు చేయించాలని దానికి అనుగుణంగా పోషకాహారం అందించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్దులు చెపుతారని వివరించారు. తీవ్రమైన పోషకాహార లోపం, మధ్యస్థ తీవ్ర పోషకాహార లోపం, తీవ్రమైన తక్కువ బరువు, మధ్యస్థ తక్కువ బరువు ఉన్న పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందిస్తారని వివరించారు.సూపర్ వైజర్లు, సీడీపీఓలు తమ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తనిఖీ చేయాలని సూచించారు.పిల్లల ఆరోగ్యం, భవిష్యత్తు తల్లితండ్రుల ఇద్దరి బాధ్యతని పేర్కొన్నారు. బాలల మొదటి వెయ్యి రోజుల దశ కీలకమని, వారికి సరైన పోషకాహారం ఇంట్లో సైతం ఇవ్వాలని సూచించారు. చక్కర పదార్థాలు ఇవ్వకూడదని తెలిపారు. తల్లులు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలిగర్భిణులు, బాలింతలు, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేకత పెట్టారని తెలిపారు.ఎదుగుదల లోపించిన పిల్లలకు వైద్యం అందించాలి5 సంవత్సరాలలోపు వయసు ఉన్న పిల్లలు ఎదుగుదల లోపిస్తే సమీప అంగన్వాడి కేంద్రాల వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు సమస్య, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. సేవలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ శ్యామ్రాజు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, సర్పంచ్ మోర లక్ష్మీ శ్యామ్రాజు, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఎంపీడీఓ రమేష్, వైద్య, ఐసీడీఎస్ సిబ్బంది

సిరిసిల్లలో ఈ నెల 30న సీఎం రేవంత్‌రెడ్డి భారీ సభ

లక్ష మందితో సక్సెస్ చేస్తాం

కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

300 కోట్ల నేతన్న బకాయిలు తీర్చింది రేవంత్ రెడ్డే

సీఎం సభతో కేటీఆర్ కు వణుకు

జిల్లా కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంచలన వ్యాఖ్యలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 30న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పర్యటించనున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ, ప్యాక్స్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.లక్ష మందితో సభ ఈ నెల 30న సిరిసిల్లలో లక్ష మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో మరో పది వేల రోజులు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందన్నారు. రేవంత్ రెడ్డి సభ సిరిసిల్లలో ఉందంటే కేటీఆర్ వెన్నులో వణుకు పుడుతుందని, కేటీఆర్ పతనం ఈ నెల 30 నుంచే మొదలు కాబోతుందని అన్నారు.ఫామ్ హౌజ్ కల్చర్ తెచ్చింది బీఆర్ఎస్ రాష్ట్రంలో ఫామ్ హౌజ్ కల్చర్ తెచ్చింది బీఆర్ఎస్ పార్టీనేనని ఆది శ్రీనివాస్ విమర్శించారు. రాష్ట్రంలో ఫామ్ హౌజ్ ఫైల్స్ పై సినిమానే తీయొచ్చన్నారు. ఎర్రవెల్లి, రంగనాయక సాగర్, జన్వాడలో ఫామ్ హౌజ్ లు కట్టుకున్నారని ఆరోపించారు. రంగనాయక సాగర్ లో పేద రైతుల భూములు పోతాయి కానీ హరీష్ రావు భూములు పోలేదన్నారు. జన్వాడలో నాలాపై కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టారని, రాష్ట్రంలో 22ఏ ను అడ్డుపెట్టుకుని బడా బాబులు భూములు దోచుకున్నారని అన్నారు. 22ఏ లో ఇల్లు నిర్మించుకున్న పేదల ఇళ్లకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. సిరిసిల్లలో కల్వకుంట్ల కుటుంబం భూములు దోచుకుందని, కవిత, రమ్య రావు లాంటి కుటుంబ సభ్యులే మీపై ఆరోపణలు చేస్తున్నారని, వాటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి సభ ద్వారా ఎవరు మంచోళ్లో, ఎవరు వెధవల్లో తెలుస్తుందన్నారు.300 కోట్ల నేతన్న బకాయిలు తీర్చింది రేవంత్ రెడ్డేనేతన్నలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన 300 కోట్లకు పైగా బకాయిలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీర్చారని, నేతన్నలకు అండగా రేవంత్ రెడ్డి ఉన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో వేములవాడలో 50 కోట్లతో యార్న్ డిపో తెచ్చామన్నారు. కేసీఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పాలికేసీఆర్ రాజన్న ఆలయానికి ఏటా 100 కోట్లు ఇస్తానని మోసం చేశారని, పది సంవత్సరాల్లో నయా పైసా ఇవ్వలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి రాజన్న ఆలయానికి రెండుసార్లు వచ్చి 250 కోట్లు ఇచ్చారని తెలిపారు. కేటీఆర్, కేసీఆర్ రాజన్న సన్నిధికి వచ్చి క్షమాపణ కోరాలని, ముక్కు భూమికి రాసి రాజన్నను క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు.సిరిసిల్ల జిల్లా ఇవ్వొద్దని కేటీఆర్ లేఖ రాశారుకేటీఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇవ్వొద్దని లేఖ రాయలేదా అని ప్రశ్నించారు. ప్రజలు పోరాటం చేస్తేనే జిల్లా వచ్చిందని, కేటీఆర్ వల్ల కాదని అన్నారు. మంత్రిగా కేటీఆర్ రాజన్న సిరిసిల్ల జిల్లాను గాలికి వదిలేశారని, 2018లో హరీష్ రావు తనను ఓడగొట్టడానికి సూరమ్మ చెరువు ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టి చుక్క నీరు కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రతి మండలంలో సమావేశాలు ఏర్పాటు చేసుకుని ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఉమ్మడి జిల్లా మంత్రులు, పీసీసీ అధ్యక్షులతో ఒక కమిటీ వేస్తామని తెలిపారు.

అంగన్‌వాడీల బలోపేతానికి ప్రజాభాగస్వామ్యం కీలకం

మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా

సిరిసిల్ల అర్బన్ ప్రభాతవార్త

చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం, పౌష్టికాహారం, విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు పట్టుగొమ్మలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి పేర్కొన్నారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా స్థానిక 3వ వార్డులో నిర్వహించిన ‘మన అంగన్‌వాడీ – మన బాధ్యత’ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ‘అంగన్‌వాడీ నిర్వహణ కమిటీ’ (ఏఎంసీ)ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. కేంద్రాల్లో మౌలిక వసతులు, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్ సౌకర్యాల పర్యవేక్షణపై కమిటీలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వ పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు సక్రమంగా అందేలా చూడటంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ ప్రశాంత్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆర్పీలు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గొర్రెలను అపహరించిన నిందితులు రిమాండ్

ముస్తాబాద్ ప్రభాత వార్త:

గొర్రెలను,పొట్టేళ్లను అపహరించిన కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన ముస్తా బాద్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బండారి లింగయ్య యెక్క మూడు గొర్రెలు రెండు పొట్టేళ్లను అపహరించినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా,కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టి అనుమానితులను విచారించగా దుబ్బాక మండలానికి చెందిన శ్రీనివాస్,నూనె ప్రభాకర్ లు గొర్రెలను,పొట్టేళ్లను అపహరించి తంగళ్లపెల్లి మండలం అంకిరేడ్డి పల్లె గ్రామానికి చెందిన చింతల రాజు,అలియాస్ రవి అను నతనికి విక్రయించగా,ఈ ముగ్గురిని మంగళవారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ముస్తాబాద్ మండల ఎస్సై జ్యోతి వివరాలు వెల్లడించారు.

టూరిజం క్లబ్ పోటీలలో ఆవునూరు ప్రథమస్థానం

ముస్తాబాద్ ప్రభాతవార్త

మండల స్థాయిలో మంగళవారం నిర్వహించిన యువ టూరిజం క్లబ్ పోటీలలో అవునూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రథమస్థానం సాధించారు.ప్రథమస్థానం సాధించినందుకు గాను 10 వేల రూపాయల నగదు అందించారు.

ఘనంగా వినాయకునికి కుంకుమ పూజలు

ముస్తాబాద్ ప్రభాత వార్త



ముస్తాబాద్ మండలము గూడెం గ్రామములో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 17 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యములో మంగళవారం కుంకుమ పూజల కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమములో గ్రామ మహిళా భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొని,వేద మంత్రోచ్చారణ ల మధ్య, గణనాథునికి ప్రత్యేక అర్చనలు చేశారు.గణనాథుని ఆశీస్సులతో గ్రామ ప్రజలు,సుఖ సంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాలని యూత్ సభ్యులు,గ్రామ పెద్దలు కోరారు.కుంకుమ పూజల తదనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అభివృద్ధి నిరంతర ప్రక్రియ

వినాయక నవరాత్రి ముగింపు ఉత్సవాలు రాజకీయాలకు అతీతంగా శాంతి యుతంగా జరుపుకోవాలి..

విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం

ఎన్నికల వరకు రాజకీయాలు..

ఆ తర్వాత అభివృద్ధే లక్ష్యం:

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కేంద్రంలో హెచ్ డి ఎఫ్ నిధులు రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన నాయి బ్రాహ్మణ సంఘం అదనపు కార్యాలయాన్ని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ తో కలిసి జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలోని అన్ని కుల సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. యూఐడీఎఫ్ నిధులు రూ.62.5 కోట్లతో జగిత్యాల పట్టణంలోని అన్ని వార్డులకు రూ.కోటికి తక్కువ కాకుండా నిధులు కేటాయించి మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు ఉండాలని, అభివృద్ధి మాత్రం నిరంతర ప్రక్రియగా కొనసాగాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొందరు కావాలనే జగిత్యాల అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ప్రజలు వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు, కార్యక్రమాలు నిర్వహించి మన సంస్కృతి, సంప్రదాయాలను ఆదర్శంగా నిలపాలని ఎమ్మెల్యే సూచించారు. మన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల ముగింపు కార్యక్రమాల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన పాటలు వేయడం, ఇష్టారీతిన వ్యవ హరించడం తగదని, ఇలాంటి చర్యలను పూర్తిగా ఖండిస్తున్నానని తెలిపారు. ప్రజలు శాంతిభద్రతలకు భంగం కలగకుండా వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించాలని కోరారు. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. 119 కోట్ల తో జగిత్యాల మెడికల్ కళాశాల పనులు వేగంగా పూర్తవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో 14కోట్లు మంజూరు కాగా ఈ ప్రభుత్వం పూర్తి నిధులు కేటాయించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి జీఎస్టీ రూపంలో రూ.9 కోట్లు చెల్లించగా, రాష్ట్ర ప్రభుత్వం వాటాతో మరో రూ.9 కోట్ల నిధుల మంజూరు తో మిగిలిన రోడ్లు, డ్రైనేజీ పనుల పూర్తికి అవసరమవుతాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. మోరపల్లి, తాటిపల్లి, చలిగల్ శివారుల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ద్వారా 2,500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలో విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. రూ.235 కోట్లతో 400కు పైగా పడకల సామర్థంతో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కుల సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం సహకారం ఉంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కుల సంఘాల అభివృద్ధికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. నాయి బ్రాహ్మణుల సెలూన్ లకు ఉచిత విద్యుత్‌తో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. ప్రజల సహకారంతో జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు గజంగి నందయ్య ,కౌన్సిలర్ వేముల శ్రీనివాస్,సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్ , టి సెక్రటరీ బండ శంకర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ కౌన్సిలర్ మ్యానపురి మహేష్, రాచర్ల విజయ్ మాజీ కౌన్సిలర్ ముస్కు నారాయణ రెడ్డి వీరబత్తిని శ్రీనివాస్ మానాల కిషన్ ఎనగందుల శ్రవణ్ రాకేష్ తొలిప్రేమ శ్రీనివాస్ శరత్ రావు పవన్ వేణు పాలొజి సత్యం మహేష్ సంఘం సభ్యులు గంగిపెల్లి గంగవ్వ రాజేశం శంకర్ గంగరాజం రాచమల్ల శ్రీనివాస్ మర్రిపెల్లి సాగర్ రాచర్ల శ్రీనివాస్ నాయకులు పాల్గొన్నారు .

వినాయక నిమజ్జనోత్సవాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ప్రశాంతంగా కొనసాగుతున్న ఉత్సవాలు

భక్తజన సందడి.. భారీ బందోబస్తు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాథులకు జగిత్యాల జిల్లా ప్రజలు ఘనంగా వీడ్కోలు పలుకుతున్నారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా వినాయక నిమజ్జనోత్సవాలు అంగరంగ వైభవంగా, ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు వద్ద నిమజ్జనోత్సవాల తీరును జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.పట్టణంలో అత్యధిక సంఖ్యలో వినాయక విగ్రహాలు చింతకుంట చెరువు వైపు తరలి వెళ్తున్నాయి.నిమజ్జనాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేపట్టిందిని తెలిపారు. విగ్రహాలను తీసుకొచ్చే వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్గాలను పర్యవేక్షించడంతో పాటు నిమజ్జన ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. చెరువు వద్ద నిమజ్జన కేంద్రాలను సిద్ధం చేశారు. భక్తులు, ఉత్సవ కమిటీలకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు. పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, విద్యుత్, లైటింగ్ తదితర ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, మున్సిపాలిటీలు, ఇతర విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయడంతో నిమజ్జన కార్యక్రమాలు సాఫీగా సాగుతున్నాయి.ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో గణనాథులకు వీడ్కోలు పలుకుతున్నారని అన్నారు. భక్తి, ఉత్సాహం, క్రమశిక్షణతో సాగిన నిమజ్జనోత్సవాలతో జిల్లా మరోసారి గణేష్ ఉత్సవాల వైభవాన్ని చాటుతుందని అన్నారు.ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, తహసీల్దార్ రామ్ మోహన్, సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మరియు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలకు తాటిపల్లి విద్యార్థిని ఎంపిక

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: మహారాష్ట్రలోని నాసిక్‌లో ఈ నెల 27 నుండి 30వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలకు తాటిపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని పూదరి అనుశ్రీ ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సతీష్ తెలిపారు.జాతీయ స్థాయి పోటీలకు గ్రామ విద్యార్థిని ఎంపిక కావడం పట్ల జగిత్యాల గ్రామీణ మండల విద్యాశాఖాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ములస్తం గంగాధర్,గ్రామ సర్పంచ్ బొలిశెట్టి గంగారెడ్డి,ఉపాధ్యాయ బృందం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అనుశ్రీని ప్రత్యేకంగా అభినందించి, జాతీయ పోటీలలో ప్రతిభ చాటి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



జిల్లా స్థాయి క్రీడా పోటీలకు అంతర్గామ విద్యార్థుల ఎంపిక

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నేటి నుండి కోరుట్లలో నిర్వహించనున్న జిల్లా స్థాయి ఆటల పోటీలకు జగిత్యాల మండలం రూరల్ అంతర్గామ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు.ఈ పోటీలకు పాఠశాల నుంచి బి. అవంతి, డి.గంగజల, ఏ.శరణ్య, బి.రాధిక,బి. ఇందు, పి.రాజ్యలక్ష్మి, కే.వైశాలి, ఏ.మంజు, ఏం. అభి, ఏం.నిశాంత్, ఎస్.సాత్విక్, ఏ.రిషి అమిత్, ఆర్.అక్షయ్,ఆర్.ఈశ్వర్ ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొండపలుకుల కోటేశ్వరరావు వెల్లడించారు.జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను సర్పంచ్ నోముల రమ్య శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ బాలు గౌడ్,ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు చీటి భూపతిరావు, ఉపాధ్యాయులు బాలే సరోజ,మాడ రజనీకర్ రెడ్డి,అనిత,భోగ రాజేందర్,ఫక్రుద్దీన్,శీలం శరత్ తదితరులు అభినందించారు.ఈ సందర్భంగా క్రీడల్లో ప్రతిభ చాటే విద్యార్థులకు ఎల్లవేళలా ప్రోత్సాహం అందిస్తామని సర్పంచ్ నోముల రమ్య శేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు.

మోరపల్లి గంగమ్మతల్లి గుడి నిర్మాణానికి 30,111 రూపాయల విరాళం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో నిర్మిస్తున్న గంగమ్మతల్లి ఆలయంలో శివుని విగ్రహ ప్రతిష్ఠాపనకు గాను మోరపల్లి గ్రామ హిందూ సేన యూత్ సభ్యులు తమ విరాళాన్ని అందజేశారు.గుడి నిర్మాణ పనులకు చేయూతగా ముప్పై వేల ఒక వంద పదకొండు రూపాయల చెక్కును ముదిరాజ్ సంఘ ప్రతినిధులకు అందజేశారు.ఈ సందర్భంగా హిందూ సేన యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామంలో ఆధ్యాత్మిక చింతన,సోదరభావం, ఐక్యతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తికావాలని, గ్రామ ప్రజలందరికీ గంగమ్మతల్లి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ముదిరాజ్ సంఘ ప్రతినిధులు, హిందూ సేన యూత్ సభ్యులు,స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

కరీంనగరంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మేయర్.

విద్యారణ్యపురి, వల్లంపహాడులో 49 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం కు భూమీ పూజ.

కరీంనగర్, ప్రభాతవార్త

:కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా పాలకవర్గం ప్రధాన లక్ష్యం అని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా శుక్రవారం 3 వ డివిజన్ లో పర్యటించారు. స్థానిక కార్పోరేటర్ సాధినేణి లావణ్య తో కలిసి రెండు చోట్ల పలు 49.20 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. డివిజన్ లోని విద్యారణ్యపురి రోడ్ నెంబర్ 1 లో యూఐడిఎఫ్ కు చెందిన 31.40 లక్షల నిధులతో సీసీ రోడ్డు అభివృద్ధికి భూమీ పూజ చేశారు. అనంతరం వల్లంపహాడులో నగరపాలక సంస్థ కు చెందిన 17.80 లక్షల సాధారణ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు భూమీ పూజ చేసి పనులు ప్రారంభం చేశారు. సంబంధిత పనులను నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్ ఆదేశించారు. ఈ సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థ పరిదిలోని ప్రతి డివిజన్ లో సమస్యలు దశలవారీగా పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం అన్నారు. నూతనంగా నగరపాలక సంస్థ లో విలీనమైన గ్రామాల డివిజన్లను ప్రాధాన్యతగా తీస్కోని డివిజన్ల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. మా పాలకవర్గం లో అన్ని డివిజన్లలో స్థానిక ప్రజలకు వసతి సౌకర్యాలు కల్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే ధ్యేయం అన్నారు. ప్రతి డివిజన్ ను మోడల్ డివిజన్ గా తీర్చిదిద్దడమే ధ్యేయంగా మా పాలకవర్గం పని



చేస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నగరపాలక సంస్థ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విషయం రాజీ పడేది లేదన్నారు. ప్రారంబించిన ప్రతి అభివృద్ధి పనిని నిర్దేశిత గడువులోగా నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేసేలా అధికారులు కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. నగర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేపట్టిన పనులను పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేలా అధికారులు చర్యలు తీస్కోవాలన్నారు. పనులు జరిగే సమయంలో ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ తప్పనిసరి అని సూచించారు. అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించకూడదని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది. డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కుప్ప కూలిన సిగ్నల్ లైట్ల స్తంభం అధికారులకు కనిపించడం లేదా..

కరీంనగర్, ప్రభాతవార్త :

నగర నడిబొడ్డున ఆర్అండ్బీ అతిథి గృహం సమీపంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు కుప్పకూలి రోడ్డుపై విరిగిపడి ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రాఫిక్ నియంత్రణ, వాహనదారుల భద్రత కోసం ఏర్పాటు చేసిన సిగ్నల్ వ్యవస్థే ఇలా నిరుపయోగంగా మారడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆర్అండ్బీ అతిథి గృహం సమీపంలోని ప్రధాన రహదారిపై సిగ్నల్ లైట్లకు సంబంధించిన ఇనుప స్తంభం కూలిపోయి, పరికరాలు విరిగిపడి కనిపిస్తున్నాయి. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ పరిస్థితి నెలకొనడంతో ప్రమాదాల ముప్పు ఉందని స్థానికులు చెబుతున్నారు. కూలిన సిగ్నల్ పరికరాలను తొలగించి, రహదారిని సురక్షితంగా మార్చాల్సిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా..?ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణకు సిగ్నల్ లైట్లు కీలకం. అవి పనిచేయకపోవడం లేదా కూలిపోయిన స్థితిలో ఉండటం వల్ల వాహనదారులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో విరిగిపడిన ఇనుప నిర్మాణాలు, పరికరాలు వాహనదారులకు



ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు.వెంటనే తొలగించి పునరుద్ధరించాలని డిమాండ్నగరంలోని ప్రధాన రహదారులపై ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. కూలిపోయిన సిగ్నల్ లైట్లను వెంటనే తొలగించి, అవసరమైన చోట కొత్త సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతోపాటు రహదారి భద్రతకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రమాదం జరగకముందే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత, దేశభక్తికి నిలువెత్తు రూపం

"బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం..

..కరీంనగర్, ప్రభాతవార్త :

అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత, దేశభక్తికి నిలువెత్తు రూపం "పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ" అని బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం కొనియాడారు.భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పార్లమెంట్ కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ సమాజాభివృద్ధే ధ్యేయంగా దీన్ దయాల్ జీవితం కొనసాగిందన్నారు. భరతమాత ముద్దుబిడ్డ, దేశోద్ధారకుడయిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ప్రతిపాదించిన ఖిఏకాత్మ మానవతావాదంఖి భావజాలం దేశ రాజకీయాలకు, సమాజానికి ఎప్పటికీ మార్గదర్శకమన్నారు.ఖిఅంత్యోదయఖి సిద్ధాంతమే మన మార్గం అని, సమాజంలో అట్టడుగున ఉన్న చివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు



అందాలనే ధ్యేయంతో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఖిఅంత్యోదయఖి సిద్ధాంతం కోసం తన జీవితాన్ని పూర్తిగా అంకితం చేశారని తెలిపారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ నిస్వార్థ రాజకీయాలు, అంకితభావం, దేశభక్తి నేటి తరానికి నిలువెత్తు నిదర్శనమన్నారు.. ప్రతి బీజేపీ కార్యకర్త ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగానీ శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ,గుజ్జు శ్రీనివాస్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆడి చెర్ల రాజు , గుంజేటి శివ కుమార్ , కటకం లోకేష్ , ఊగిలే సుధాకార్, ముత్యాల జగన్ రెడ్డి, జోన్ , మండల ఆధ్యక్షులు మాడిశెట్టి సంతోష్, ప్నాద శివరాజ్, జూడి బాల్ రెడ్డి, అవుధూర్తి శ్రీనివాస్, కుంట తిరుపతి, కార్పొరేటర్ లు బండ రమణారెడ్డి, కర్రె అనిల్ , నాంపల్లి శ్రీనివాస్ , దాసరి రమణారెడ్డి బీజేవైఎం నాయకులు గుర్రం వెంకటేష్ కోలా అశోక్ లు పాల్గొని దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి

గణనాథుడికి ఘన వీడ్కోల

కరీంనగర్ , ప్రభాతవార్త :

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ప్రతిష్ఠించిన గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ముఖ్య అతిథిగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు చప్పుళ్ల నడుమ గణనాథుడిని నిమజ్జనానికి భక్తిశ్రద్ధలతో సాగనంపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణతో పాటు కమిషనరేట్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

బద్దిపల్లి యువకుడి మృతిపై కలెక్టర్ కు బండి సంజయ్ ఫోన్



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

.కరీంనగర్, ప్రభాతవార్త :

వినాయక నిమజ్జనం సందర్భంగా దురదృష్టవశాత్తు మల్కాపూర్ ఎస్సారెస్పీ కాలువలో పడి మరణించిన అహాన్ రుద్ర(16) కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ను కోరారు. ఈరోజు చెన్నై పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అహాన్ రుద్ర చనిపోయారనే విషయాన్ని తెలుసుకున్న వెంటనే కలెక్టర్ కు ఫోన్ చేసి ఆరా తీశారు. అహాన్ రుద్ర అంత్య క్రియల కోసం తక్షణ సాయంగా రూ.25 వేలను ఆయన కుటుంబ సభ్యులకు బండి సంజయ్ పంపారు. జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి అహాన్ రుద్ర మృతిపై ఆరా తీశారు. శోక సంద్రంలో మునిగిపోయిన రుద్ర కుటుంబ సభ్యులకు అండగా నిలవాలని కోరారు.

ఐఏంఎ అధ్యక్షుడిగా అరుణ్ కటారి



కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త :ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సీనియర్ సర్జన్ డాక్టర్ అరుణ్ కటారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సీనియర్ పీడియాట్రీషియన్ డాక్టర్ చల్లూరి విజయ్ కుమార్, కోశాధికారిగా గైనకాలజిస్ట్ డాక్టర్ ఆడెపు మానస ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి డాక్టర్ అలీమ్ ప్రకటించారు. అక్టోబర్ మొదటి వారంలో వీరు బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిపారు.



29న ఉచిత కంటి వైద్య శిబిరం

కరీంనగర్, ప్రభాతవార్త :

నగరంలోని మహర్నగర్లో గల ఈఎన్ గార్డెన్లో ఈనెల 29న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు.గౌతమి ఫౌండేషన్, శంకర ఐ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు.శిబిరానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను శుక్రవారం కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్కు అందజేశారు.ఆయన నివాసంలో గౌతమి ఫౌండేషన్ నిర్వాహకులు డా. గౌతమి ఆహ్వాన పత్రికను అందించారు.ఈ సందర్భంగా డా. గౌతమి మాట్లాడుతూ.. శిబిరంలో కంటికి సంబంధించిన అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.కంటి సమస్యలను గుర్తించి అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు చికిత్స అందించనున్నట్లు పేర్కొన్నారు.అవసరం ఉన్న వారికి కళ్లద్దాలను కూడా ఉచితంగా అందజేస్తామని చెప్పారు.కంటి సమస్యలతో బాధపడుతున్న వారు శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కంటి ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని కోరారు.అవసరమైన వారు శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్కుమార్గౌడ్ పాల్గొన్నారు.కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ, యూసుఫ్ అలీ, జమ్ము హాజరయ్యారు.మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్ పాల్గొన్నారు.పలువురు వైద్యులు, ఫౌండేషన్ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.శిబిరాన్ని విజయవంతం చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

దేవునితో చిల్లర రాజకీయాలు...

ఎమ్మెల్యే కౌశిక్ కు తగదు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

దేవుణ్ణి అడ్డుపెట్టుకుని చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని, ఓట్ల కోసం భక్తిని వాడుకోవడం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరుపై నిప్పులు చెరిగారు.

హుజురాబాద్‌లో గణేష్ నిమజ్జనం జరిగిన తీరు బాధాకరం అని కౌశిక్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందని, గత తెరాస (బిఆర్ఎస్) ప్రభుత్వంలో కూడా ఇలాగే జరిగిందని వారు గుర్తు చేశారు. ప్రజల మనోభావాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తుందని, అందుకే చెరువుల్లో నీరు లేకపోయినా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి నిమజ్జనానికి సహకరించిందన్నారు. మహిళా మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి హుజురాబాద్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన విషయం పట్టణ ప్రజలందరికి తెలుసన్నారు. చందాలు అడుగుతారనే భయంతో నియోజకవర్గానికి రాకుండా తప్పించుకు తిరిగిన కౌశిక్ రెడ్డి.. కనీసం ఒక్క వినాయకుడిని అయినా దర్శించుకున్నారా....? అని ప్రశ్నించారు. అసందర్భంగా భక్తిని అడ్డుపెట్టుకుని ఓట్ల గురించి మాట్లాడటం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు.

ప్రణవ్ చేసిన పనులకు క్రెడిట్ కొట్టేస్తున్నాడు...

కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రజలకు ఎమ్మెల్యేగా ఉంటున్నారా లేక కేసీఆర్, కేటీఆర్‌లకు పాలేరుగా పనిచేస్తున్నారా....? అని వారు మండిపడ్డారు. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి, బాధ్యత లేకుండా ఊరేగడం ఆయనకు అలవాటుగా మారిందన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ చేసిన అభివృద్ధి పనులను తాను చేసినట్లుగా చెప్పుకుంటూ తిరగడం శోచనీయమన్నారు. ఎథిక్స్ కమిటీ ముందు విచారణలో తన శాసనసభ సభ్యత్వం ఎక్కడ పోతుందోనన్న భయంతోనే కౌశిక్ రెడ్డి ఇలాంటి చిల్లర రాజకీయాలకు తెరలేపుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి చూసి కడుపుమంటతోనే కౌశిక్ రెడ్డి ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.

ఈ మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్, పట్టణ అధ్యక్షుడు తిరుపతి, జిల్లా చేనేత సెల్ అధ్యక్షుడు సదానందం, మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, మొలుగు రాధ, మైనారిటీ నాయకులు ఇమ్రాన్, సేవాదళ్ అధ్యక్షుడు వినోద్ తదితరులు పాల్గొన్నారు.



దీన్‌దయాళ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను, సిద్ధాంతాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం దీన్‌దయాళ్ జయంతిని పురస్కరించుకుని హుజురాబాద్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ... దీన్‌దయాళ్ ప్రతిపాదించిన 'ఏకాత్మ మానవవాదం', సమాజంలో చివరి వ్యక్తికి లబ్ధి చేకూరాలనే 'అంత్యోదయ' స్ఫూర్తితోనే ప్రధాని మోడీ పేదలకు ఉచిత వైద్యం, రేషన్, ఇళ్లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికే బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు గంగిశెట్టి ప్రభాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు తిప్పబత్తిని రాజు, గంట సంపత్, 23వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ దుర్గ, పట్టణ ఉపాధ్యక్షుడు ఇల్లందుల ప్రణీత్, కార్యదర్శులు కుసుమ సమ్మయ్య, బొడిగే రాధ, బొరగాల సారయ్య, నీలం రవీందర్, గంధం అనిల్, నాయకులు పురాణం శ్రీనివాస్, తూర్పాటి రామచంద్రం, పర్థం విజయ్, తూర్పాటి రాజ్ కుమార్, తూర్పాటి రమేష్, భూతం సాయిరాం, తూర్పాటి ఐలయ్య, తూర్పాటి సురేష్, తూర్పాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



జమ్మికుంటలో...

జమ్మికుంట పట్టణంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన విశేష సేవలను నాయకులు స్మరించుకుని నివాళులు అర్పించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా పట్టణంలో పలు చోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా బిసి మోర్చా అధ్యక్షులు ఆకుల రాజేందర్, పార్టీ సీనియర్ నాయకులు శీలం శ్రీనివాస్, బచ్చు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్ వార్త



మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ.....

విద్యార్థులు సమతుల్య పోషకాహారం తీసుకోవాలి.....

డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

విద్యార్థులు సమతుల్య ఆహారం తీసుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రభుదాస్ అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ మైనారిటీ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గత రెండు మాసాల క్రితం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బిఎస్కె) వైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహించి, దృష్టి లోపాలున్న 38 మంది విద్యార్థులను గుర్తించి వారికి కంటి అద్దాలు అందజేశారు. ఆర్ బి ఎస్ కే వైద్య బృందం హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రభుదాస్ చేతుల మీదుగా విద్యార్థులకు కంటి అద్దాలుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ మాట్లాడుతూ కంటి సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. మంచి పోషకాలతో నిండిన సమతుల్య ఆహారం తీసుకోవాలని, తగినంత నిద్ర పోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని మొబైల్ ఫోన్ కు దూరంగా ఉండాలని ఎవరికైనా కంటిలో డబుల్ దృష్టి, మబ్బుగా ఉన్న దృశ్యం, ఎరుపు కళ్ళు, కాంతి వెలుగులు, కళ్ళు లేదా కనురెప్పల వాపు వంటి లక్షణాలు ఉంటే అశ్రద్ధ చేయకుండా తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని కంటిని సంరక్షించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కె వైద్యాధికారి డాక్టర్ మొగిలి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అశ్విని, ఫార్మసిస్ట్ పుష్పాంజలి తదితరులు పాల్గొన్నారు.



నిమజ్జన ఉత్సవ సమితి కార్యవర్గానికి ఘన సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలో గణపతి నిమజ్జన ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకంగా పని చేసిన గణపతి నిమజ్జన ఉత్సవ సమితి కార్యనిర్వహణ కమిటీని శుక్రవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా సత్కరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమజ్జన ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ విష్ణుదాసు గోపాల్ రావు, గౌరవ సలహాదారులు మంచికట్ల మురళి, కళ్లెపు సుధాకర్ రావు, గుంటి శ్రీనివాస్ మాట్లాడుతూ... నిమజ్జనం అనంతరం ఉత్సవ సమితిని ప్రత్యేకంగా పిలిచి సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే తొలిసారని తెలిపారు. కార్యక్రమంలో జరిగిన మంచి, చెడు, లోటుపాట్లను సమీక్షించుకోవడం ద్వారా భవిష్యత్ ఉత్సవాల్లో వాటిని సరిదిద్దుకునే అవకాశం ఉంటుందన్నారు. హుజురాబాద్‌లో గణపతి నిమజ్జనం ఎన్నడూ లేని విధంగా సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో జరిగిందని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో పలుమార్లు సమావేశాలు నిర్వహించి మండపాల నిర్వాహకులతో చర్చించడం వల్ల ప్రతి ఒక్కరూ సూచనలను పాటించారని పేర్కొన్నారు. ఉరుములు, మెరుపులతో వర్షం కురిసినప్పటికీ సాయంత్రం 6 గంటల నుంచి తెల్లవారుజామున 6 గంటల వరకు 12 గంటల పాటు గణపతి విగ్రహాలు ఊరేగింపుగా తరలివచ్చాయని తెలిపారు. మంగళ వాయిద్యాలు, మహిళల కోలాటాలు, చిన్నారుల నృత్యాలు, డప్పు చప్పుళ్లతో భక్తులు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిమజ్జన కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారని అభినందించారు. నిమజ్జన కార్యక్రమం విజయవంతం కావడంలో మున్సిపల్ పాలకవర్గం, సిబ్బందితో పాటు ఆర్డీఓ జలకుమారి, తహశీల్దార్ నరేందర్, ఏసిపి మాధవి, సిఐలు కరుణాకర్, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు అందించిన సహకారం మరువలేనిదని తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అందరూ సమష్టిగా పని చేయడంతో నిమజ్జన కార్యక్రమం విజయవం తమైందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కమిషనర్ కిషన్, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఏఈ నరేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌లు నిమజ్జన ఉత్సవ సమితి కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. నిమజ్జన ఏర్పాట్లలో విశేషంగా పని చేసిన మున్సిపల్ సిబ్బందిని కూడా సత్కరించారు. చైర్ పర్సన్ సుహాసిని మాట్లాడుతూ... నిమజ్జన ఉత్సవ సమితి కార్యనిర్వహణ కమిటీ 200 శాతం అంకితభావంతో పని చేసిందని, వారి సహకారం మున్సిపల్ పాలకవర్గానికి ఎంతో దోహదపడిందని అన్నారు. సమితి అందించిన సేవలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. రాబోయే బతుకమ్మ, దసరా పండుగలను కూడా ఇదే స్ఫూర్తితో ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ సమితి సహకారం అవసరమని పేర్కొన్నారు. అనంతరం నిమజ్జన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చైర్ పర్సన్ సుహాసిని, కమిషనర్ కిషన్, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఏఈ నరేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు కన్నన్ దురైరాజు, నల్లగోని రాకేష్, కోరపల్లి సురేష్, సలహాదారులు అంకతి వాసు, కనకం శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు అయిత సందీప్, పంజాల సతీష్, కోశాధికారి కొమురవెల్లి సంతోష్, కార్యవర్గ సభ్యులు భూసారపు శ్రీనివాస్, ఆకుల సదానందం, నూనె సదానందం, కందుల సందీప్, నాగకోయల్కార్ సుమన్, మేకల మల్లేష్, మేకల తిరుపతి, కొమురవెల్లి రాజు, దామెర అనురాగ్, సందమల్ల బాబు, పాషా సౌండ్స్ ఉల్ఫత్, మున్సిపల్ జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వినాయక నిమజ్జన రోజు ఇరువర్గాల ఘర్షణ...

8మందిపై కేసు నమోదు.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము కోర్కల్ గ్రామములో వినాయక నిమజ్జన రోజు తో మరో రోజు డీజే సౌండ్ సిస్టమ్ విషయం పై అదే గ్రామానికి చెందిన ఇరువర్గాల మధ్య గొడవ జరిగి పరస్పరం దాడి చేసుకోగా, సమాజములో శాంతి భద్రతకు విఘాతం కలిగించడం వలన మొదటి గ్రూపుకు చెందిన రావనవేన సాగర్, కొలిపాక రాకేష్, కొలిపాక కుమార్, రావణవేణి సదయ్య లుకాగా, రెండో గ్రూపుకు చెందిన అంబాల రాజకుమార్, ఎలకపెల్లి రాహుల్, ఎలుకపల్లి రాజు, పూసాల కుమార్ పై కేసు నమోదు చేసుకునీ, ఆ ఎనిమిది మంది నీ స్థానికి తహశీల్దార్ ముద్దసాని రమేష్ ఎదుట శుక్రవారం హాజరు పరిచారు.



దళారుల మాయమాటలతో భూసేకరణ బాధితులు మోసపోవద్దు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: దళారుల మాయమాటలతో భూసేకరణ బాధితులు ఎవరూ మోసపోవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, ఎన్టీపీసి, సింగరేణి, రాజాపూర్ ప్రాంతాలలో జరుగుతున్న భూసేకరణతో పాటు, జాతీయ రహదారులు, రైల్వే మార్గాల విస్తరణ నిమిత్తం జరుగుతున్న భూసేకరణ ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నేరుగా బాధితులకే నష్టపరిహారం అందుతుందని తెలిపారు. రామగుండం, ఎన్టీపీసి, సింగరేణి, రాజాపూర్ ప్రాంతాలలో సింగరేణి సంస్థకు సంబంధించిన భూసేకరణ జరుగుతుండగా, జిల్లాలో వివిధ ప్రాంతాలలో కొత్త జాతీయ రహదారులు, రైల్వే మార్గాల నిర్మాణం కోసం భూములు సేకరిస్తుండగా, కొంతమంది దళారులు, మధ్యవర్తులు ప్రవేశించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ నష్టపరిహారం ఇప్పిస్తామని నమ్మిస్తూ అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. భూమి కోల్పోతున్న బాధితులు ఎవరూ ఇలాంటి దళారులు, మధ్యవర్తుల మాయ మాటలను నమ్మి మోసపోవద్దని, ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రావాల్సిన నష్టపరిహారాన్ని ప్రభుత్వ అధికారులే నేరుగా బాధితులకు తెలియజేసి అందజేస్తారని, పరిశ్రమలు, సింగరేణితో పాటు నేషనల్ హైవేస్, రైల్వే భూసేకరణ విషయాలలోనూ మధ్యవర్తులు ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, మోసపూరితంగా వ్యవహరించినా వెంటనే సంబంధిత అధికారులకు, పోలీసులకు సమాచారం అందించాలని, అనధికార వ్యక్తులను నమ్మి మోసపోవద్దు అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



అక్టోబర్ మొదటి వారంలో
ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: అక్టోబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై హమాలీ సంఘాల ప్రతినిధులు, లారీ ఓనర్ల యాజమాన్యంతో సంబంధిత అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీ కార్మికులకు కొరత రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల్లో హమాలీల సమస్య తలెత్తకుండా ముందస్తుగా హమాలీలను సమకూర్చుకోవాలని, స్థానికంగా హమాలీల కొరత ఉంటే ప్రత్యామ్నాయంగా బీహార్ కార్మికులను అందుబాటులో ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. అక్టోబర్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నందున, ఆ నాటికి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, మిల్లుల మ్యాపింగ్, రవాణా, గోదాముల గుర్తింపు తదితర అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, లారీ ఓనర్ల యాజమాన్యం, హమాలీ సంఘాల ప్రతినిధులు, రవాణా కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఒకే స్వరం.. వందేమాతరం

గోదావరిఖని, ప్రభాతవార్త: ఒకే సమయం.. ఒకే లయ.. ఒకే స్వరం.. అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ ప్రాంగణం దేశభక్తి గీతంతో మార్మోగింది. నమామి భారతం-వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు పాఠశాలకు చెందిన సుమారు 350 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్.వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని దేశభక్తిని చాటారు.బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబరు 7న రచించిన వందేమాతరం గేయం ఆయన రచించిన ఆనందమఠం నవలలో వెలుగుచూసింది. స్వాతంత్ర్యోద్యమ సమయంలో ప్రజల్లో దేశభక్తి, జాతీయ చైతన్యాన్ని రగిలించిన గేయంగా ఇది ప్రత్యేక స్థానం సంపాదించింది. వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు ఒకే సమయంలో సామూహిక గానం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని జాతీయభావాన్ని చాటారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన సామూహిక గానం గిన్నిస్ రికార్డు దిశగా నిలిచిన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.





రూపునారాయణపేటలో
ఎమ్మెల్యేకు ఘనంగా పాలాభిషేకం

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం రూపునారాయణపేట గ్రామానికి 33 కెవి సబ్ స్టేషన్ మంజూరుకు కృషిచేసిన ప్రభుత్వ విప్పు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కు స్థానిక సర్పంచ్ బొంగోని రమ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమా శ్రీనివాస్ మాట్లాడుతూ రూపు నారాయణపేట గ్రామానికి ఈ ప్రాంత రైతులకు ప్రజలకు విద్యుత్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా 33 కెవి సబ్ స్టేషన్ మంజూరు చేసినందుకు ప్రభుత్వ విప్పు విజయ రామారావుకు ఈ ప్రాంత ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి సర్పంచులు ఆవుల ప్రసాద్, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు అంబాల కొమురయ్య, పడాల రాజు, రాగిడి శ్రీనివాస్‌రెడ్డి, అంకం రమేష్, నీర్ల శ్రీనివాస్, రాగిడి రవీందర్, సమ్మిరెడ్డి రెడ్డి, ఉపసర్పంచ్ జీలుక స్వప్న సంతోష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

ఒత్తిడిలో జర్నలిస్టు.. పెరుగుతున్న మరణాలు

వృత్తి ఒత్తిళ్లపై ఆందోళన సంక్షేమంపై సమగ్ర అధ్యయనం

చట్టబద్ధ రక్షణ అవసరం హక్కుల కోసం ఐక్యంగా సాగాలి

గోదావరిఖని ,ప్రభాతవార్త: పాత్రికేయ రంగంలో పెరుగుతున్న వృత్తిపరమైన ఒత్తిళ్లు జర్నలిస్టులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, ఫలితంగా ఆకస్మిక మరణాల ఘటనలు ఆందోళన కలిగించే స్థాయిలో పెరుగుతున్నాయని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాడూరు కరుణాకర్ అన్నారు. జర్నలిస్టుల జీవన పరిస్థితులు, వృత్తిపరమైన సమస్యలు, ఆర్థిక ఇబ్బందులపై ప్రభుత్వం సమగ్ర అధ్యయనం చేయించి, సంక్షేమానికి శాశ్వత చర్యలు చేపట్టాలని కోరారు.రామగుండం, అంతర్గాం ప్రాంతాల్లో శుక్రవారం డబ్ల్యూజేఐ అనుబంధ ప్రెస్ క్లబ్‌లను రాష్ట్ర కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ కుమార్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. గోదావరిఖనిలోనూ క్లబ్‌రామగుండం, అంతర్గాం పారిశ్రామిక ప్రాంతాల్లో డబ్ల్యూజేఐ అనుబంధంగా ప్రెస్ క్లబ్‌లు ఏర్పాటు కావడం అభినందనీయమన్నారు. ఇందుకు కృషి చేసిన పంజాల రాధాస్వామిగౌడ్‌ను అభినందించారు. త్వరలో గోదావరిఖని కేంద్రంలోనూ డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంతర్గాం సర్పంచి ఆంబోతు రవికుమార్, గోలివాడ సర్పంచి కొలిపాక చంద్రారెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి పూదరి సత్తయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం కిరణ్‌కుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్, గౌడ సంఘం నాయకులు సింగం సత్తయ్యగౌడ్, బందారపు బుగ్గరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త



సుల్తానాబాద్‌లో ఈ నెల 27న ఉమ్మడి జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ ఎంపిక పోటీలు

ఎస్జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్



పెద్దపల్లి, ప్రభాతవార్త: కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ ఎంపిక పోటీలు ఈ నెల 27న సుల్తానాబాద్‌లో నిర్వహిం చనున్నట్లు పెద్దపల్లి జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ తెలిపారు. స్థానిక ఎన్ ఎన్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో అండర్14, అండర్17 బాలబాలికల విభా గాల్లో ఎంపిక పోటీలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని 4 జిల్లాలకు చెందిన అర్హత కలిగిన క్రీడాకారులు ఈ పోటీలకు హాజరుకావచ్చని తెలిపా రు. క్రీడాకారులు 27న ఉదయం 9 గంటలకు ఎలిజిబిలిటీ ఫామ్‌తో వేదిక వద్ద రిపోర్టు చేయాలని సూచిం చారు. ప్రతిభ ఆధారంగా క్రీడాకారులను తదుపరి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం 9396540067, 9989848858, 9618336976 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



కొమురమ్మ మృతికి కందుల సంతాపం.

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని అబిడ్డిపల్లె గ్రామానికి చెందిన దొంగల శ్రీకాంత్ యాదవ్ తల్లి దొంగల కొమురమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రామగుండం అసెంబ్లీ ఇన్‌చార్జి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి శుక్రవారం అబిడ్డిపల్లెలోని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కొమురమ్మ మృతికి సంతాపం వ్యక్తం చేసిన సంధ్యారాణి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పుల్లూరి పృథ్వీరాజ్, టోట్ల సతీష్ యాదవ్, తీర్థాల కుమారస్వామి, దాత రాకేష్, రామునేని రాజేంద్ర ప్రసాద్, రాజేష్, రాజు, కృష్ణ, పవన్, కృష్ణ, శ్రీనివాస్, అభిలాష్, విష్ణు పాల్గొన్నారు.

గాధం రాజయ్య కుటుంబానికి చెక్కు అందజేసిన హరిపురం సర్పంచ్

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన కీర్తిశేషులు గాధం రాజయ్య కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.25,500 ఆర్థిక సహాయాన్ని చెక్కు ను అందజేశారు. హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ మంగళవారం మంజూరైన రూ.25,500 విలువైన చెక్కును గాధం రాజయ్య కుమారుడు గాధం శ్రీధర్కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అవసరంలో ఉన్న కుటుంబాలకు ఈ నిధి అండగా నిలుస్తుందని వారన్నారు.



పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ భావనలతో అభివృద్ధి దిశగా భారత్

బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ

చొప్పదండి,ప్రభాతవార్త: దేశ సమగ్ర అభివృద్ధికి బాటలు వేసే ఏకాత్మ మానవవాద సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించి, దేశంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపికి పటిష్ట పునాదులు వేసిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా శనివారం భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ నాటి భారతీయ జనసంఘ్ నుండి నేటి బిజెపి వరకు ఆయన ఏకాత్మ మానవవాదం సిద్ధాంతం ఆధారంగా ఆత్మనిర్భర్, అంత్యోదయ భావనలతో పథకాలు రూపకల్పన చేసి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందించి ప్రభుత్వం ముందుకు సాగుతుందని, వారి సిద్ధాంతాల ఆధారంగా ప్రస్తుతం స్వశక్తి, స్వదేశీ స్వాభిమానం,స్వావలంబనలతో భారతదేశం ఆర్థిక



శక్తి ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ దేశం కోసం ప్రజా సేవ కోసం తన సర్వస్వాన్ని అంకితం చేసిన మహనీయుడని ఆయన స్ఫూర్తితో ప్రతి కార్యకర్త పని చేయాలని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్ట కుమార్, బీజేవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేశ్, మాజీ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, బిజెవైయం పట్టణ అధ్యక్షులు గంగు సంపత్,నాయకులు గుండేటి వెంకటరమణ,తాడూరి రామకృష్ణ, ఎడవెల్లి రాజారాం,అమరగొండ తిరుపతి, జాగిరి రాజేందర్, రాకేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఆ రోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం

ఘనంగా ఫార్మసిస్టుల దినోత్సవం

ఫార్మసిస్ట్ సిబ్బందిని సన్మానించిన సంఘం చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: అంతర్జాతీయ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి జన్ ఔషధి కేంద్రంలో సేవలందిస్తున్న ఫార్మసిస్టులు నాంపల్లి మమత, కస్తూరి కావ్య, అసిస్టెంట్ కళ్యాం హర్షవర్ధన్ రెడ్డిలను సంఘ అధ్యక్షులు (చైర్మన్) ఇప్ప శ్రీనివాస్ రెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని కొనియాడారు. చొప్పదండి పి ఎ సి ఎస్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి జన్ ఔషధి కేంద్రంలో ప్రైవేట్ మెడికల్ షాపులతో పోలిస్తే దాదాపు 80శాతం వరకు రాయితీతో నాణ్యమైన జనరిక్ మందులు లభిస్తున్నాయని తెలిపారు. సంఘం ఎటువంటి లాభాపేక్ష లేకుండా, కేవలం స్థానిక ప్రజలకు, పేద, మధ్యతరగతి వర్గాలకు అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఔషధాలు అందించాలనే సంకల్పంతోనే ఈ కేంద్రాన్ని నడుపుతున్నామని స్పష్టం చేశారు. చొప్పదండి మండల ప్రజలు, రైతులు, పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఈ కేంద్రాన్ని సందర్శించి నాణ్యమైన మందులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు నిజానపురం చందు, నాయకులు పెరుమాండ్ల గంగయ్య, ముద్దం తిరుపతి గౌడ్, వడ్లూరి శ్రీనివాస్, సంఘ కార్యదర్శి (సీఈఓ) కళ్యాం తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీఎం శ్రీ పాఠశాలలకు బైలింగువల్ డిక్షనరీలు, క్రీడా సామాగ్రి కొనుగోలుకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: పీఎం శ్రీ పాఠశాలలకు బైలింగువల్ డిక్షనరీలు, క్రీడా సామాగ్రి కొనుగోలుకు దరఖాస్తుల ఆహ్వానం అని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద తెలిపారు. డైరెక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్, తెలంగాణ, హైదరాబాద్ ఆదేశాల మేరకు 2026 2027 సంవత్సరానికి గాను జిల్లాలోని పదహారు పీఎం శ్రీ పాఠశాలలకు అవసరమైన బైలింగువల్ డిక్షనరీలు, క్రీడా సామాగ్రి కొనుగోలుకై అర్హత గల వారి నుండి దరఖాస్తులను ఆహ్వానించడమైనదని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన పదహారు పీఎం శ్రీ పాఠశాలల అభివృద్ధి కొరకు ఈ బైలింగువల్ డిక్షనరీలు మరియు క్రీడా సామాగ్రిని కొనుగోలు చేయడం జరుగుతుందని, ఆసక్తి గల వారు తమ యొక్క దరఖాస్తులను సెప్టెంబర్ ఇరవై ఎనిమిది లోగా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయము నందు సమర్పించవలసిందిగా కోరడమైనది. కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అదనపు సమాచారం కొరకు తొమ్మిది ఎనిమిది నాలుగు తొమ్మిది ఎనిమిది ఏడు ఎనిమిది ఆరు రెండు రెండు నెంబర్లో సంప్రదించవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

వాగేశ్వరీలో వేడుకగా ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవం

తిమ్మాపూర్, ప్రభాత వార్త : మండలం లోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరాన్ని ఎంపవరింగ్ ఫార్మసిస్ట్ ఫర్ హెల్తియర్ ఫ్యూచర్ అను అంశంపై నిర్వహిస్తారని నిర్వాహకు లు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సన్‌రైజ్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కొండపాక కిరణ్ కుమార్ మాట్లాడు తూ ఈ మధ్యకాలంలో వయసుతో సంబంధం లేకుండా యుక్త వయసులో గుండెకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయని, నేటి యువతలో పెరుగుతున్న ఒత్తిడి, నిద్రలేమి, జంక్ ఫుడ్స్ అలవాటు, శారీరక శ్రమ తగ్గడం వంటివే గుండె జబ్బులు ముందస్తుగా రావడానికి ప్రధాన కారణాలని హెచ్చరించారు. దీనిని



నివారించడానికి ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, యోగా, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతతను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉచిత వైద్య శిబిరం సన్ రైస్ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా బ్లడ్ షుగర్, బిపి, ఈసీజీ పరీక్షలు నిర్వహిం చారు. ఈసీజీలో లోపాలున్నవారికి ఉచితంగా 2డి ఈకో పరీక్ష హాస్పిటల్ లో నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు . ఉచిత వైద్య శిబిరంలో సుమారుగా 150 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వాగేశ్వరి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ డి శ్రీనివాస్ రెడ్డి, మెంబర్లు వినోద్, సిహెచ్ ప్రకాష్ రెడ్డి, డాక్టర్ కొండపాక కిరణ్ కుమార్, డాక్టర్ దివ్య ప్రియాంక, డాక్టర్ మహేష్ కుమార్ రెడ్డి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ ఎలిగేటి శ్రవణ్ కుమార్, విభాగాధిపతి డాక్టర్ డి శ్రవణ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినే టర్ ఎం సాయి చరణ్. అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు విజయవంతం చేయండి

సంఘం అధ్యక్షులు దండే రాజయ్య

చొప్పదండి,ప్రభాతవార్త: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని చొప్పదండి పద్మశాలి సంఘం అధ్య క్షులు దండే రాజయ్య కోరారు. ఈ మేరకు చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం, గౌరవ అధ్యక్షులు, పట్టణ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకల చొప్పదండి పట్టణంలోని నేతన్న విగ్రహం వద్ద ఆదివారం నిర్వహించనున్నందున, చొప్పదండి పద్మశాలి కుల సంక్షేమ సంఘం, చొప్పదండి పట్టణ పద్మశాలి యువజన సంఘం, చేనేత సహకార సంఘం, పవర్ లూమ్ యజమానుల సంఘం, బట్టల వర్తక వ్యాపార సంఘం, పద్మశాలి పట్టణ మహిళా సంఘాలు, చొప్ప దండి పట్టణ పద్మశాలి భజన సంఘాలు, చొప్పదండి పట్టణ పద్మశాలి సంఘాలు, భజన సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని దండే రాజయ్య కోరారు.



కుప్పకూలిన డ్రైనేజీ పనులపై విచారణ చేపట్టాలి

బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు టైటాస్ డిమాండ్



మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలం తాటిపల్లి శివారులోని రాళ్లపల్లి వెళ్లే మార్గంలో ఒరై సమీపంలో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ రక్షణ గోడలు 20 రోజులకే కుప్ప కూలిన ఘటనపై అధికారులు పూర్తిస్థాయిలో వెంటనే విచారణ చేపట్టాలని బిజెపి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక టైటాస్ డిమాండ్ చేశారు, సుమారు 8 లక్షల అధ్యాయంతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ సమయంలో సిమెంటు, ఇసుక మిశ్రమం సక్రమంగా వాడకుండా నాసిరకంగా నిర్మించడం వల్లనే డ్రైనేజీ వాటి గోడలు విరిగిపడ్డాయని, నిర్మాణ సమయంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన కాంట్రాక్టర్ ఇష్ట రీతిగా నాసిరకం పనులు చేపట్టడంతో ప్రజాధనం వృధా అవుతుందని, నాణ్యత ప్రమాణాలు పాటించ కుండా నిర్మించిన ఈ పనులపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేని యెడల బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని టైటాస్ తెలిపారు,



పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండల బీజేపీ కార్యాలయంలో శుక్రవారం పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా అధ్యక్షులు గాజుల మల్లేశం మాట్లాడుతూ, 2047 నాటికి ఆత్మనిర్భర్, సమృద్ధ, సమర్థ, సంపన్న భారత్ నిర్మాణానికి ప్రతి బీజేపీ కార్యకర్త క్రమశిక్షణతో, నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి వెంకటస్వామి. మాజీ ఎంపిటిసి రాచర్ల రమేష్. బీజేవైఎం మండల అధ్యక్షుడు పొనుగంటి గౌతం. నులుగొండ సురేష్. జనగం రాములు. నులుగొండ సురేష్ ,నక్క ఆనందం. బండారి రాజు. పరుశురాం. గుండేటి గంగారం. గోపాల్. పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గురుకుల విద్యార్థుల ఎంపిక

మల్యాల, ప్రభాతవార్త: కోరుట్ల లో జరిగిన జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో మల్యాల మండలం తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాల కు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జి.హారిక అండర్ 16 విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్,అదే విధంగా ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న ఆర్.మనీషా 1000 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించినారని ,ఈ నెల 26,27 వ తేదీలలో హన్మకొండ లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో విద్యార్థులు పాల్గొన నున్నట్లు ప్రిన్సిపాల్ మానస, పి. ఈ. టి, మధు లిక లు తెలిపారు.



పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఘన నివాళులు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పరశురామ్ ఎడపల్లి నాయకత్వంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు...ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ... పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారు ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం సిద్ధాంతం సమాజంలోని చివరి వ్యక్తి సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని దేశ నిర్మాణానికి మార్గదర్శకంగా నిలిచిందని పేర్కొన్నారు.దేశం, సమాజం పట్ల ఆయన అందించిన సేవలు, ఆలోచనా విధానం, సిద్ధాంత నిబద్ధత, సేవా స్ఫూర్తి నేటి తరానికి సైతం ఆదర్శప్రాయమని అన్నారు. సమాజంలోని ప్రతి వర్గం అభ్యున్నతికి కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా సంకల్పించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహా చారి,



సీనియర్ నాయకులు గుడి రవీందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మెరుపుల గంగాధర్ గౌడ్, సీనియర్ నాయకులు రాజురి కిరణ్, స్వామి కుమార్,రాజిరెడ్డి, లక్ష్మీ మ్మరాజం, అనిల్, పెంచాల మహేశ్, కిరణ్, చీలుముల రమేశ్, తిరుపతి,శ్రీకాంత్, ప్రదీప్, బ్రహ్మప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారులు బాగు పరచాలి

సి పి ఎం మండల కార్యదర్శి గురజాల శ్రీధర్ డిమాండ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండల కేంద్రం నుంచి కొదురుపాక కు వెళ్లే బ్రిడ్జి సమీపాన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడం వల్ల ప్రజలు ప్రమాదానికి గురి కావలసిన పరిస్థితి పాలకుల , అధికారుల,నిరక్ష్యాన్నికి ఏర్పడుతుంది రోడ్లు భవనాల శాఖ అధికారులు ఆఫీసులకే పరిమితమవుతూ రోడ్ల మరమ్మత్తులకు పరిష్కారము చేపట్టడంలో ప్రజల భద్రత పట్ల , ప్రజలంటే లెక్క లేకుండా,పూర్తి నిరక్ష ్యం వహిస్తున్నారు ఈ నిరక్ష్యాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాం అని పేర్కొన్నారు.పూర్తిగా ప్రమాదాలు జరుగుతే



దీనికి పూర్తి బాధ్యత రోడ్ల భవనాల శాఖ అధికారులే బాధ్యత వహించాలని తెలియజేస్తూ,తక్షణమే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్,అధికార యంత్రంగాన్ని కోరారు.

మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు

వేములవాడ టౌన్ప్రభాత వార్త

మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో... మిడ్ మానేరు ముంపు గ్రామాల నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు.ప్రతి మిడ్ మానేరు ముంపు గ్రామ నిర్వాసిత కుటుంబానికి 5 లక్షల 4 వేల రూపాయల పరిహారాన్ని వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు నిర్వాసితులకు ఇచ్చిన ఉపాధి కల్పిస్తామనే హామీని కూడా అమలు చేయాలని కోరారు అలాగే... ముంపు గ్రామాల నిర్వాసితుల పెండింగ్ సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంతమంది నిర్వాసితులకు ఇళ్లు మంజూరు చేశారు ఎంతమంది ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నారు? అనే వివరాలను ప్రభుత్వం



స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే అప్పులు, బ్యాంకు రుణాలు తీసుకుని ఇళ్లు నిర్మించుకున్న నిర్వాసితుల సమస్యలకు కూడా ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. మిడ్ మానేరు నిర్వాసితులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని అన్నారు.మూడు సంవత్సరాలు గడిచినా ఇంకా పెండింగ్లో ఉన్న సమస్యలకు ఇకనైనా పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు లింగంపల్లి శంకర్, జింక అనిల్, సురువు వెంకట్, మండల ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్, గుండెకార్ల లక్ష్మ ణ్, మండల ఉపాధ్యక్షులు ఎరుగొక్కుల రమేష్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అనంతపల్లిలో కోతుల బెడద..

కుక్కలతో భయాందోళన లో గ్రామస్థులు

!!ఇళ్లలోకి చొరబడుతున్న కోతులు

మహిళలు, వృద్ధులు, చిన్నారుల్లో భయాందోళ!

!వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ, సంబంధిత

అధికారులకు గ్రామస్థుల విజ్ఞప్తి

బోయిన్ పల్లి ప్రభాత వార్త

కోతుల బెడదతో మహిళలు వృద్ధులు చిన్నారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని అనంత పల్లి గ్రామస్తులు తెలిపారు. ఇంటి పరిసరాలలో కోతులు కనిపించిన ప్రతిసారి వాటి నుంచి రక్షి ంచుకునేందుకు తలుపులు మూసుకోవాల్సి వస్తుందని అన్నారు. పిల్లలు పాఠశాలలకు వెళ్లే



సమయంలో బయట ఆడుకునే సమయంలో కోతులు ఎదురుపడతాయేమోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వృద్ధులు ఒంటరిగా ఉండే మహిళలు కోతులను తరిమికొట్టే పరిస్థితి లేకపోవడంతో మరింత ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. కోతుల గుంపులు ఇళ్ల పైకప్పులు చెట్లు విద్యుత్ స్తంభాల వద్ద సంచరిస్తుండడంతో ప్రజలు భయపడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.కోతుల బెడద నుంచి కుక్కల నుండి గ్రామానికి విముక్తి కల్పించి, మహిళలు, వృద్ధులు, చిన్నారులు భయంలేకుండా సంచరించే పరిస్థితి కల్పించాలని అనంతపల్లి గ్రామ ప్రజలు మాజీ ఉపసర్పంచ్ పర్శా మల్లేశం వెంకన్న నరేష్ చందు మల్లేశం ప్రవిన్ తిరుపతి నవిన్ తదితరులు డిమాండ్ చేస్తున్నారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త

ఉపాధి పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఉపసర్పంచ్ బాధనేని మురళి కోరారు. శుక్రవారం కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామంలో వీబి జీ రామ్ జీ గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో ఈ పథకం ద్వారా 202627 సంవత్సరంలో చేపట్టే పనులను



గుర్తించి, ఆమోదం తెలిపారు. గ్రామ కార్యదర్శి మమత, టిఏ మల్లేశం, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్, వార్డు సభ్యులు ఉప్పుల శాంత, జ్యోతి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త





పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండల కేంద్రంలో పరిసరాల పరిశుభ్రత పై బోయిని పల్లి గ్రామ సర్పంచి నల్లమోహన్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. గ్రామంలో ఎక్కడ పారిశుద్ధ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ ఉన్నారు వర్షాకాలం లో వచ్చే అనేక విష జ్వరాలకు పరిసరాల పరిశుభ్రత కారణం అవుతుంది కాబట్టి ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలకు తాను సూచించారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ మెరుపుల చందన జలంధర్,పాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు.



మిడ్ మానేరుకు భారీ వరద 4 గేట్లు ఎత్తివేత

బోయిన్ పల్లి ప్రభాత వార్త

మిడ్ మానేరు రిజర్వాయర్ కు వరద పెరిగింది. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు నీటిమట్టం 316.80 మీటర్లకు చేరింది. పూర్తి స్థాయి 318 మీ. రిజర్వాయర్ సామర్థం 27.55 గిలీది లకు గాను ప్రస్తుతం 24.52 గిలీది నిల్వ ఉంది.ఇన్ ఫ్లో 11,750 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 8,170 క్యూసెక్కులుగా ఉంది. స్పిల్ వే ద్వారా 8000 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. 4 గేట్లు (12,13,15,16) 0.55 మీ, 2 గేట్లు (11,17) 0.60 మీ మేర ఎత్తారు. దిగువ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



తడ గొండ కు బతుకమ్మ తెప్ప మంజూరు

బోయిన్ పల్లి ప్రభాత వార్త

చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి మండలం తడగొండ గ్రామానికి తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ వేడుకలు వస్తున్న సందర్భంగా బతుకమ్మ తెప్ప కావాలని అడుగగా బతుకమ్మ తెప్పను మంజూరు చేసి నేడు ప్రొసీడింగ్ పత్రాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గ్రామ పంచాయతీ పాలక వర్గం కు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ చేపూరి వెంకటేష్,సింగల్ విండో డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, చేపూరి కనుకయ్య, రెండ్ల లచ్చయ్య, మండల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన అరెల్లి మల్లేశ్వరి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. మృతురాలు మల్లేశ్వరి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆమె మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షుడు మ్యాదరవేన



కుమార్, మేడగోని రాజయ్య, నాయకులు కాపరబోయిన భాస్కర్, రొడ్డ శ్రీనివాస్, దామెర శ్రీనివాస్, బర్ల కుమార్,తుమ్మల అశోక్,బడికెల శ్రీనివాస్, గెల్లు భార్గవ్, గొర్రె రవి, గొర్రె నాగరాజు,మేడగోని రాజీర్,చిప్ప రాజు,బేతు రాజయ్య తదితరులు పాల్గొన్నారు

సహకార సంఘ సభ్యుల ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యత

సర్వ సభ్య సమావేశంలో మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్ ప్రభాతవార్త:

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యుల ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి.,మంథని కార్యాలయంలో 89 సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘ సభ్యులు, రైతులకు అవసరమైన సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు తమవంతు కృషి చేస్తున్నామని తెలిపారు. సహకార సంఘం ద్వారా రైతులకు పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, ఎరువులు, ధాన్యం కొనుగోలు వంటి వివిధ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు సకాలంలో అవసరమైన సహకారం అందిస్తూ, సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సహకార సంఘం అభివృద్ధి చెందితే సభ్యులు, రైతులకు మరిన్ని ప్రయోజనాలు అందే అవకాశం ఉంటుందని, అందుకు పాలకవర్గం, సిబ్బంది, సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సంఘం ద్వారా గత రబీ సీజన్ లో ఎక్కడ లేని విధంగా అత్యధికంగా 36 కేంద్రాలు నిర్వహించి 5,05,585 క్వింటాల్ల ధాన్యం కొనుగోలు చేసి జిల్లాలో, రాష్ట్రంలో ప్రథమ స్థానం లో నిలిచామని అన్నారు. అంతే కాకుండా ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్, సహకార అధికారి సహకారం తో గుంజపడుగు శివారు లో రూ.3.40 కోట్లతో పిఎం కుసుమ్ ద్వారా సౌర విద్యుత్ ను ప్రోత్సహించేందుకు సోలార్ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసుకోవడం జరిగిందని అన్నారు. తద్వారా సంఘానికి రూ.51 లక్షల ఆదాయం సమకూరనుందని అన్నారు. ఈ సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీలు, గోనె సంచుల సమస్య రాకుండా తగు చర్యలు చేపడుతున్నామని, ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లుల కు తరించేలా తగు పకడ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో పూర్తి జవాబుదారి తనంగా వ్యవహరిస్తామని, రైతుల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు



చేపడుతామని అన్నారు. గత సీజన్ లో జరిగిన ఇబ్బందులు మళ్ళి పునరావృతం కాకుండా చూసుకుంటామని అన్నారు. ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో రైతుల కు ధాన్యం లో ఎలాంటి కోతలు లేకుండా కొనుగోళ్ళు చేపడుతున్నామని అన్నారు. టీజీఈఆర్సి సలహాదారు శశి భూషణ్ కాచే మాట్లాడుతూ స్వాతంత్ర్య, సహకార ఉద్యమ కాలంలో కొంత మంది వ్యక్తులు తమ ఆస్తులు, డబ్బులు దారాదత్తం చేసి సంస్థలను కాపాడుకున్నారని అన్నారు. కరీంనగర్ జిల్లాలో మెట్ పల్లి, వావిలాల చేనేత సహకార సంఘాలు కాల గమనం లో నిర్వహణ లోపాల మూలంగా నిర్వీర్యం అయ్యాయని అన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి లాంటి వారు చేపట్టిన రుణ మాఫి లాంటి సంస్కరణల వల్ల రైతుల రుణాలు మాఫీ అయ్యాయని, సకాలం లో రుణాలు చెల్లించిన వారికి రూ.5 వేల ఇన్సెంటివ్ అందిచారని గుర్తు చేశారు. ముందుగా సంఘ మాజీ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ అకాల మృతి కి సంతాప సూచకంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. ఈ సమావేశంలో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్, సిరిమూర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి మొండయ్య, ఉడుత మాధవి - పర్వతాల్ యాదవ్, దేవల్ల విజయ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, సర్పంచులు తోటవల్లి పోచయ్య, సంగెం సరోజన గట్టయ్య, న్యాతరి లతాశ్రీనివాస్, గుమ్మడి సమ్మయ్య, సంధ్య భానేష్, జాడి రామస్వామి, మాజీ ఎంపిపి కొండ శంకర్, సంఘ మాజీ డైరెక్టర్ ఇనుముల సతీష్, నాయకులు బెజ్జంకి డిగంబర్, వేల్పుల గట్టయ్య, తిరుపతి, సబ్బని సంతోష్, పెద్ద సంఖ్యలో సభ్యులు, రైతులు,సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతు ఎఫ్ బి ఓ షేర్లు తీసుకోవాలి

చైర్మన్ ఇనగంటి భాస్కరరావు

రామగిరి ప్రభాతవార్త

కమాన్ పూర్ వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని ప్రతి రైతు ఎఫ్ బి ఓ షేర్లు తీసుకోవాలని సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో షేర్లు తీసుకున్న రైతులకు సర్టిఫికెట్లను పాలకవర్గం ఆధ్వర్యంలో ఎఫ్.పి.ఓవాటాదారులకు షేర్ సర్ కమాన్ పూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్ బి ఓ)లో సభ్యత్వాలు పొంది, వాటా ధనం చెల్లించిన రైతులకు షేర్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు మాట్లాడుతూ... సహకార రంగం ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ ఎఫ్.పి.ఓ సేవలను విస్తరిస్తున్నట్లు తెలిపారు. రైతులు సమైక్యంగా ఏర్పడి విత్తనాలు, ఎరువుల కొనుగోలుతో పాటు పంట ఉత్పత్తుల విక్రయాల ద్వారా ఎక్కువ లాభాలు సాధించవచ్చని సూచించారు.ఎఫ్.పి.ఓలో భాగస్వాములైన రైతులకు సొసైటీ ద్వారా అందించే అన్ని రకాల సదుపాయాలు, ప్రోత్సాహకాలు



అందుబాటులో ఉంటాయని, మిగతా రైతులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఎఫ్.పి.ఓలో సభ్యులుగా చేరాలని కోరారు. అలాగే ఒక్కో షేరు 100 రూపాయలు ఉంటుందని ప్రతి రైతు కనీసం 20 షేర్లు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్ మాట్లాడుతూ రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించని యెడల వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు అర్ధవార్షిక లెక్కలు చూడడం జరిగిందని పేర్కొన్నారు స్వల్ప కాలిక రుణాల యొక్క వడ్డీ వెంటనే చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలోవైస్ చైర్మన్ చిందం తిరుపతి, డైరెక్టర్లు గుండేటి శ్రీ మూర్తి , అడ్వాల చంద్రయ్య, వరాల నర్సింగం భానోత్ లక్ష్మి, ప్యాక్స్ సీఈవో తిమ్మరాజు సంతోష్, కుమార్, సిబ్బంది రవీందర్, కుమార్, సాబీర్ మరియు పరిధిలోని రైతు లు, పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారంతోనే చిన్నారులకు ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్ యాస్మిన్ ఫిరోజ్ పాషా అన్నారు. కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో పోషణ అభియాన్‌లో కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి అవసరమైన పౌష్టికాహారం, సమతుల్య ఆహారం, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ గురించి తల్లులకు అవగాహన పెంపొందించుకోవాలన్నారు.పిల్లలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఐరన్, కాల్షియం, ప్రోటీన్లు,ఇతర పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేయించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గంగ లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు కనక లక్ష్మి, మాధవి, ఆశా వర్కర్ బాబాయి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

మంథని వార్త



వియత్నాం విద్యా పర్యటనకు మంథని ఉపాధ్యాయుడు భరత్ రెడ్డి ఎంపిక

మంథని ప్రభాతవార్త:

తెలంగాణ పాఠశాల విద్యాశాఖ, ఎస్ సి ఈ ఆర్ టి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల ఎక్స్‌పోజర్ విజిట్ మరియు ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్ కింద వియత్నాం దేశ పర్యటనకు మంథని జెడ్పిహెచ్ ఎస్ బాలికల పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు భరత్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ విద్యా పర్యటన 10.10.2026 నుండి 17.10.2026 వరకు జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను ఎంపిక చేసి అంతర్జాతీయ విద్యా విధానాలను



అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. భరత్ రెడ్డి గణిత బోధనలో చూపిస్తున్న ప్రతిభ, విద్యార్థుల పట్ల అంకితభావంతో పనిచేస్తుండటంతో ఆయన ఈ అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు. వియత్నాంలోని విద్యా సంస్థలను సందర్శించి అక్కడి బోధనా పద్ధతులను తెలుసుకుని రాష్ట్రంలో అమలు చేసేందుకు ఈ పర్యటన దోహదపడుతుంది ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, మంథని ప్రజలు భరత్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. ఆయన పర్యటన విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

ఛలో యాదగిరి గుట్ట సభను విజయవంతం చేయండి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముత్తారం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్

ముత్తారం, ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న తలపెట్టిన ఛలో యాదగిరి గుట్ట సభను విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముత్తారం మండల అధ్యక్షుడు బండారి సుధాకర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 9వ తెలంగాణ ఉద్యమకారుల వార్షికోత్సవ సభను చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వారి ఆకాంక్షలు ఆకాంక్షలు నెరవేరడమే లక్ష్యంగా యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రాంగణం వేదికగా జరుగనున్న ఈ వార్షికోత్సవ సభకు తెలంగాణ ఉద్యమకారులు భారీగా తరలిరావాలని ప్రకటనలో కోరారు.

హెచ్ ఐవి బాధితుల పట్ల సమాజంలో వివక్ష వీడాలి

ఐసీటీసీ కౌన్సిలర్ సత్యానంద్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఇన్‌చార్జ్ బొల్లం దీప్తి

లక్కారం జడ్పీహెచ్ ఎస్‌లో హెచ్ ఐవిబ్రయిడ్స్‌పై ప్రత్యేక అవగాహన సదస్సు

ముత్తారం, ప్రభాతవార్త:

హెచ్ ఐవి బాధితుల పట్ల సమాజంలో ఉన్న వివక్షను వీడి వారిని ఆదరించాలని ఐసీటీసీ కౌన్సిలర్ సత్యానంద్, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఇన్‌చార్జ్ బొల్లం దీప్తి తెలిపారు. ముత్తారం మండలం లక్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, పాఠశాల సిబ్బందికి హెచ్ ఐవి/ఎయిడ్స్ వ్యాధిపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ ఐవి అనేది మానవ నిరోధక శక్తిని క్షీణింపజేసే వైరస్ అని, ఇది ముదిరిన స్థితిని ఎయిడ్స్ అంటారని తెలిపారు. సురక్షితం కాని లైంగిక సంబంధాలు, పరీక్షించని రక్తాన్ని ఎక్కించడం, వాడిన సిరంజిలు, సూదులను తిరిగి వాడటం, వ్యాధిగ్రస్తురాలైన తల్లి నుండి బిడ్డకు ఇది సంక్రమిస్తుందని స్పష్టం చేశారు. అయితే హెచ్ ఐవి బాధితులతో కలసి మెలిసి ఉండటం, కరచాలనం చేయడం, ఒకే పళ్లెంలో ఆహారం తినడం లేదా దోమలు కుట్టడం వల్ల ఈ వ్యాధి వ్యాపించదని అపోహలను తొలగించారు. యువత సరైన జీవనశైలిని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ ఎం పుష్పలత, ఆశా కార్యకర్త కల్పనలతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతిభ పురస్కారాలకు మంత్రి అడ్లూరిని ఆహ్వానించిన ట్రస్మా కమిటి

ప్రభాతవార్త బుగ్గారం

వృత్తిరీత్యా ఉపాధ్యాయులు భారత ప్రథమ ఉపరాష్ట్రపతి మరియు ద్వితీయ రాష్ట్రపతి జన్మదినం సెప్టెంబర్5 ను పురస్కరించుకొని ప్రతి ఏటా నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈనెల 27 ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా వివిధ ప్రైవేట్ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయుల ప్రతిభ పురస్కారాల ఆత్మీయ సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ను సాధారణంగా ఆహ్వానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయిన్పల్లి శ్రీధర్ రావు,గౌరవ అధ్యక్షులు భోగ



రవి ప్రసాద్ పట్టణ జగిత్యాల కోశాధికారి కొంగల రవీందర్ రెడ్డి, ఉమ్మడి ధర్మపురి ప్రైవేట్ పాఠశాలల కరెస్పాండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

ఎండపల్లిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ పనులు పరిశీలించిన మంత్రి

ఎండపల్లి ప్రభాతవార్త

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణ పనులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్,శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ఆఫీస్ రూమ్, వెయిటింగ్ హాల్ నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, దసరా లోపు పార్టీ కార్యాలయ పనులు పూర్తి చేసి కార్యకర్తలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజారాంపల్లి సర్పంచ్ సంగ రమేష్, మరియు వెల్గటూర్, ధర్మారం, ఎండపల్లి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, రూప్లా



నాయక్, గెల్లు శేఖర్ యాదవ్, మద్దుల గోపాల్ రెడ్డి, చంద్రా రెడ్డి, తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

అభివృద్ధి సంక్షేమానికిమొదటి ప్రాధాన్యత

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్షణ్ కుమార్

పెగడపల్లి ప్రభాతవార్త:ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం పెగడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి, కల్యాణలక్షి మ్మ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తూ పథకాలను ప్రజలకు చేరువ చేస్తోందన్నారు. వ్యవసాయ ఆధారిత ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించి అవసరమైన నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా గొల్లపల్లి మండలంలోని రంగధామునిపల్లి, దీకొండ చెరువులను అభివృద్ధి చేసి పెగడపల్లి మండలానికి సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పెగడపల్లి మండలంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసుకుంటూ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.మండలంలోని 39 మంది లబ్ధిదారులకు రూ.39,04,524 విలువైన కల్యాణలక్షి మ్మ చెక్కులను, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 115 మంది లబ్ధిదారులకు



రూ.35,39,500 విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, దసరా సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ చీరలు అందజేస్తామని చెప్పారు.2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో ధర్మపురి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. పుష్కరాల పనులకు ఇప్పటికే రూ.117 కోట్లు మంజూరు కాగా, అదనంగా రూ.80 కోట్ల నిధుల కోసం కోరగా ప్రభుత్వం నుంచి అనుమతి లభించినట్లు వెల్లడించారు.కార్యక్రమంలో పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు గౌడ్, తాసిల్దార్ నిజాముద్దీన్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, ఆర్ ఐ జమున, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపతి, నాయకులు ఒరుగల శ్రీనివాస్, సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, పూసాల తిరుపతి, చాట్ల విజయభాస్కర్, మంద పెళ్లి అంజయ్య, వెల్మ బలరాంరెడ్డి, ఇస్లావత్ రవి నాయక్, చెట్ల కిషన్, కుంచె రాజేందర్, దీకొండ మహేందర్ , వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్

ప్రవిద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత, పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజాగౌడ్ అన్నారు. శుక్రవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. భోజనం నాణ్యత, రుచిని స్వయంగా పరిశీలించడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాలలో నిల్వ ఉంచిన బియ్యం, పప్పు దినుసులు, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. భోజనం తయారు చేసే ప్రాంతం, తాగునీటి సౌకర్యం, వంట పాత్రలు, పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేశారు. వంటశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు.అనంతరం



విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి, విద్యార్థుల హాజరు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయుల హాజరు వివరాలను కూడా తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతున్నదీ లేనిదీ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, మండల పంచాయతీ అధికారి ప్రదీప్, ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి రాజు తదితరులు ఉన్నారు.

మల్యాల లో న్యాయవాదిపై దాడి

చందుర్తి :ప్రభాతవార్త

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో న్యాయవాది బోదాసు రమేష్ పై రుద్రంగి గ్రామానికికి చెందిన యువకులు దాడి చేశారు. రుద్రంగి నుండి వేములవాడకు కారులో వెళుతున్న యువకులు మల్యాల గ్రామంలో రమేష్ ఇంటి ముందు కారును చెట్టుకు ఢీకొట్టడంతో విషయం తెలియడంతో న్యాయవాది రమేష్ బయటకు వచ్చే యువకులతొ మాట్లాడుతుండగా యువకులు న్యాయవాదిపై దాడి చేసినట్లు బాధితుడు రమేష్ తెలిపారు. ఈ సంఘటనపై బాధితుడు చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. పూర్తిస్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఎస్సై రమేష్ తెలిపారు,

ధర్మపురి వార్త



పోషణపై అవగాహనకు క్విజ్ పోటీలు

పెగడపల్లి, ప్రభాతవార్త

:పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా బతికేపల్లి అంగన్వాడీ కేంద్రం 5లో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గర్భిణులు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పాలు, గుడ్లు వంటి పోషక విలువలున్న ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్తూరి పద్మ, రెండో వార్డు సభ్యుడు కట్ల రాజేందర్ కుమార్, అంగన్వాడీ టీచర్లు సౌజన్య, శైలజ, మణెమ్మ, రమాదేవి, గౌతమి, ఆయా రమాదేవితో పాటు గర్భిణులు, బాలింతలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.



రైతులకు మెరుగైన సేవలు అందించాలి

రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:

రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్ ్యంగా హాక్ ఫార్మర్ సర్వీస్ సెంటర్ పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ సూచించారు.ధర్మపురి పట్టణంలో ఏర్పాటు చేసిన హాక్ ఫార్మర్ సర్వీస్ సెంటర్ను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి కేంద్రం ద్వారా రైతులకు అవసరమైన సేవలు సులభంగా అందేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కబడ్డీలో సత్తా చాటిన ధర్మపురి విద్యార్థిని



ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గడ్డం హర్షిని రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైంది. ఇటీవల జగిత్యాల జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయికి ఎంపికైంది. అక్టోబరు 1 నుంచి 4వ తేదీ వరకు వేములవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో హర్షిని పాల్గొననుంది. ఈ సందర్భంగా సదరు విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, వ్యాయామ విద్యా ఉపాధ్యాయురాలు స్వప్నతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

మొక్కలు నాటుడు మా డ్యూటీ నరకుడు మీ ఇష్టం !

హరితహారం చెట్లకు రక్షణ ఎక్కడ? నాటుడు నరుకుడేనా,,,ఆగని భారీ వృక్షాల నరికివేత



మల్యాల, ప్రభాతవార్త: పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ నినాదం జోరుగా ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ధంగా కొనసాగు తోంది, ప్రతి ఏటా గ్రామాల్లో లక్షలాది గా మొక్కలు నాటడం, ఉన్న మొక్కలను పట్టించుకోకపోవడం, ఆపై ఏపుగా పెరిగిన చెట్లు భారీ వృక్షాలను నరికివేతకు పాల్పడడం మామూలైపోయింది, కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గంలోని కొండగట్టు నుండి రాజారం వరకు రోడ్డు పక్కన ఉన్న భారీ వృక్షాలతో పాటు, గ్రామాలలో నాటిన చెట్లు కూడా పలు రకాల కారణాలతో నరికివేతకు గురవుతున్నాయి, అధికారుల ముందస్తు ప్రణాళికలు లేకుండా మొక్కలను హడావిడిగా నాటడం అవి పెరిగిన అనంతరం నీడనిచ్చే సమయంలో అర్ధాంతరంగా నరికి వేయడం పట్ల పర్యావరణ ప్రేమికులు విమర్శిస్తున్నారు, కొందరు తమ స్థిరాస్తులకు, ఇండ్లకు అడ్డంగా ఉన్నాయన్న నెపంతో పథకం ప్రకారం స్థానిక అధికారుల కనుసన్నల్లోనే సెలవు దినాలలో వాటిని తొలగిస్తుండగా, మరోవైపు విద్యుత్ తీగలకు అంతరాయం కలుగుతుందన్న కారణంగా వారాంతపు చెట్ల కొమ్మల నరికివేత కార్యక్రమం లో విద్యుత్ సిబ్బంది ఏపుగా పెరిగిన చెట్లను తొలగిస్తున్నారు, దీన్ని అదులు చూసుకొని మరికొందరు వ్యూహంతో భారీ వృక్షాలను సైతం దర్జాగా తొలగించడం పలు విమర్శలకు దారి తీస్తున్నాయి, చెట్లు నరికి వేస్తున్న కనీసం వాటి పై కన్నెత్తి చూడకుండా పంచాయతీ అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి,దీంతో పర్యావరణం, పచ్చదనం కనుమరుగవు తుండగా, నీడనిచ్చే అనేకచోట్ల నరికిన చెట్ల మొండాలు, తొలగించిన భారీ వృక్షాలు దర్శనమిస్తున్నాయి, మొక్కలను నాటి కంటికి రెప్పలా సంరక్షించాల్సి న చేతులే తిరిగి ఆ చేతులతో నరికి వేయడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ప్రణాళిక రహితంగా మొక్కలను నాటి చివరికి నరికి వేయడం, ప్రజాధనం వృధాతోపాటు పర్యావరణానికి విఘాతం కలుగుతున్న సంబంధిత అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు, మల్యాల తొ పాటు ప్రధానామార్గంలోని రోడ్డు ఇరువైపులా హరితహారం చెట్లను, భారీ వృక్షాల నరికివేత ఆగడం లేదు, కొన్నిచోట్ల ఏళ్ల నాటి భారీ వృక్షాలు కావడంతో కోతుల స్థావరాల బెడద తీవ్రంగా ఉన్నందున పలుచోట్ల పాక్షికంగా కొమ్మలు తొలగిస్తున్నప్పటికీ, పలువురు ఇళ్ళ ముందు స్థిరాస్తి యజమానులు తమ ఇష్టానుసారం చెట్లను తొలగిస్తున్న పట్టించుకునే నాధుడు లేకుండా పోయారని ప్రజలు అంటున్నారు, మండల వ్యాప్తంగా ప్రణాళిక బద్ధంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి వాటిని పరిరక్షించి అనుమతి లేకుండా చెట్లు నరికిన వారిపై జరిమానాలు విధించి అక్రమ నరికివేత ల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు,



రూ. I.05 లక్షలకు లడ్డూ ప్రసాదం!

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో కొలువై ఉన్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీ విఘ్నేశ్వర స్వామి నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగియడంతో, శ్రీ విఘ్నేశ్వర స్వామి నిమజ్జన శోభాయాత్రకు బయలుదేరే ముందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్వామివారి లడ్డూ ప్రసాదం వేలంపాటను నిర్వహించారు. భక్తుల పోటీ నడుమ సాగిన ఈ వేలంపాటలో పట్టణానికి చెందిన అనంతుల రవీందర్ దంపతులు 1,05,116 రూపాయలకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. స్వామివారి లడ్డూను వేలంలో పాడుకోవడం పట్ల రవీందర్ దంపతులు తమ ఆనందాన్ని, భక్తిభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కటకం సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు అల్లాడి శ్రీనివాస్, సంఘ ప్రతినిధులు, సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

లోయర్ మానేరుకు స్వల్ప ఇన్ ఫ్లో..

తిమ్మాపూర్, ప్రభాత వార్త: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కరీంనగర్ జిల్లాలోని లోయర్ మానేరు జలాశయానికి స్వల్ప ఇన్ ఫ్లో వస్తున్నది. మిడ్ మానేరు జలాశయంతో పాటు మోయతిమ్మెద వాగు, ఇతర వాగుల నుండి 5వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదవుతున్నది. వాగుల ద్వారా 3వేలు, మిడ్ మానేరు నుండి రెండు వేల క్యూసెక్కుల వరద ఎల్ ఎండీ లోకి వస్తున్నాయి. 24.034 టీఎంసీల సామర్థం గల ఎల్ఎండీలో ప్రస్తుతం 11.629 టీఎంసీల నీళ్ల ఉన్నాయి. వర్షాలు కొనసాగితే మరింత నీటి మట్టం పెరిగే అవకాశం ఉంది.





సర్కార్ బడికి జలగండం

వర్షానికి పాఠశాలలో నిలిచిన వరద నీరు

విద్యార్థుల చదువుకు ఆటంకం.. పట్టించుకుని అధికారులు

మానకొండూర్, ప్రభాతవార్త : ప్రభుత్వాలు పాలకులు మారిన సర్కారు బడికి జలగండం తప్పడం లేదు. ప్రతి యేటా వర్షాకాలంలో కురుస్తున్న వర్షానికి నీరంతా పాఠశాలలోకి ఆవరణమంతా చేరి విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకం కలుగుతుంది. మానకొండూరు మండలంలోని వెల్ది గ్రామంలో రెండురోజులుగా కురిసిన వర్షానికి ప్రభుత్వ హైస్కూల్ కు వరద నీరంతా చేరి పాఠశాల ఆవరణలో చేరి నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతూ, దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, అంతేకాకుండా విషపురుగులు కనిపిస్తున్నాయని విద్యార్థులు భయముందోళన చెందుతున్నారు. వర్షం కురిసింది అంటే పాఠశాల ఆవరణమంతా చిన్నపాటి కుంటల తయారవుతుంది. వర్షపు వరద నీటితో పాఠశాల ఆవరణ చుట్టూ ఉన్న ప్రహరీ గోడ కూడా కూలిపోయే విధంగా ఉందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు వర్షపు వరద నీటిలో నుండే నడుచుకుంటూ తరగతి గదిలోకి వెళ్లవలసిన దుస్థితి దాపరించింది. ప్రతి ఏటా వర్షాకాలంలో వరద నీటితో విద్యార్థులు అవస్థలు పడుతున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు మాత్రం సర్కారు బడి జలగండం నుండి తప్పించే చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సర్కారు బడిలోకి వర్షపు వరద నీటి రాకుండా శాశ్వత పరిష్కార మార్గం చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.





ఏవియేషన్‌లో ఆకాశమంత అవకాశాలు

ప్రభుత్వ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ.. రూ.1.09 లక్షల కోర్సు ఫీజు ఉచితం

45 మందికి ప్రతి బ్యాచ్‌లో ప్రవేశం .. 65 మందిలో ఏడుగురికి ఎంపిక

గోదావరిఖని, ప్రభాతవార్త: విమానయాన రంగంలో స్థిరపడాలనుకునే పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు సువర్ణావకాశం లభిస్తోంది. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి, ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ లేదా డిగ్రీ పూర్తిచేసిన అర్హులైన అవివాహిత యువతకు వారధి పథకం ద్వారా ఏవియేషన్ రంగంలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ.సాంబశివరావు తెలిపారు. హైదరాబాద్ ముషీరాంబాగ్‌లోని గో ఫ్లై క్యాంపస్ ప్రతినిధులు గురువారం కళాశాలకు వచ్చి విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు....

రూ.1.09 లక్షల భారం కలెక్టర్‌దే.....

18 నుంచి 27 ఏళ్లలోపు అర్హులైన యువతకు ఎయిర్ హోస్టెస్, విమానాశ్రయ గ్రౌండ్ స్టాఫ్ విభాగాల్లో శిక్షణ అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఒక్కో బ్యాచ్‌లో 45 మందికి ప్రవేశం కల్పిస్తుండగా.. కోర్సు ఫీజు రూ.1.09 లక్షలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష భరి స్తారని వివరించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివిన అర్హులైన విద్యా ర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

ఉద్యోగ నైపుణ్యాలపై శిక్షణ...

ఆరు నుంచి ఎనిమిది నెలలపాటు వృత్తి నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రయాణికుల సేవలు, వ్యక్తిత్వ వికాసం, గ్రూమింగ్, విమానాశ్రయ నిర్వహణ తదితర అంశాల్లో శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తిచేసిన వారికి దేశంలోని వివిధ విమానాశ్రయాల్లో ప్యాసింజర్ సర్వీస్ అసిస్టెంట్, బ్యాగేజ్ హ్యాండ్లింగ్ తదితర విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని తెలిపారు. నెలకు రూ.18 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనం పొందవచ్చని వివరించారు...

డ్రైవ్‌లో ఏడుగురికి ఎంపిక...

కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి 65 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో డి.అక్షయ, చౌదరి శిరీష, అజ్మీరా కృష్ణవేణి, సాయి శ్రీజ, ఇషా ఫాతిమా, అఖిల, కావ్యశ్రీ మొత్తం ఏడుగురు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి డా.జీ. సుబ్బారావు, టీఎస్‌కేసీ మెంటార్ పి.ఉషారాణి, అధ్యాపకులు సవిత, నివేదిత, డా.ఏ.సురేష్, డా.సతీష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సంరక్షణ, హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త: వయోవృద్ధుల సంరక్షణ, హక్కుల పరిరక్షణ ప్రతి



ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా వయోవృద్ధుల సంక్షేమ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించి, జిల్లాలోని వయోవృద్ధుల సంక్షేమం, సంరక్షణ, వారి హక్కులకు సంబంధించిన పోస్టర్లు, ఎల్డర్ గైడ్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కలెక్టరేట్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంరక్షణ, భద్రత, సంక్షేమం, చట్టబద్ధమైన హక్కులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, వృద్ధులను గౌరవంగా చూసుకోవడం, వారి అవసరాలను గుర్తించి తగిన సహాయ సహకారాలు అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ రాజయ్య, పెద్దపల్లి టాస్క్ అధికారి కౌసల్య, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత, సీనియర్ సిటిజన్ కమిటీ మెంబర్ జీవన్ రాజు, సుల్తానాబాద్ ఓల్డ్ ఏజ్ హోం అధ్యక్షులు సతీష్, ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను ఆదుకోవాలి..

రైతు సంఘం నాయకులు రాము

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా ఇల్లందుకుంట మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురుగాలులు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేశాయని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో సరైన సమయంలో వర్షాలు కురవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న కరీంనగర్ జిల్లా రైతాంగం, ఎట్టకేలకు వర్షాలు కురవడంతో పంటలు సాగు చేశారన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో పత్తి చేనులు, వరి పొలాలు నేలవాలడంతో



రైతులు నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటూ రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేయగా పత్తి, వరి పంటల కోసం విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీలకు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టి పంటలు చేతికందే దశకు చేరుకున్న సమయంలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురవడంతో పలు ప్రాంతాల్లో పంటలు నేలమట్టమయ్యాయని, దీంతో రైతులు పెట్టిన పెట్టుబడులు దెబ్బతినడంతో పాటు దిగుబడులు తగ్గే ప్రమాదం ఏర్పడిందని రాము ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వాతావరణ పరిస్థితుల కారణంగా సాగులో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులకు తాజా వర్షాలు మరింత నష్టాన్ని కలిగించాయని రైతులు ఆందోళన చెందుతున్నారని, పంటలు నేలవాలడంతో నష్టం ఎంతమేర జరిగిందనే దానిపై ప్రభుత్వం తక్షణమే సమగ్రంగా అంచనా వేయాల్సిన అవసరం ఉందని రైతు సంఘం నాయకులు పలువురు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. **క్షేత్రస్థాయిలో పంట నష్టాలను పరిశీలించాలి...**

భారీ వర్షాలు, ఈదురుగాలులతో దెబ్బతిన్న పత్తి, వరి పంటలను రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము డిమాండ్ చేశారు. రైతుల పంట నష్టాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి సమగ్ర నివేదిక రూపొందించాలని, నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం నిరక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. పంట నష్టాలపై తక్షణమే సర్వే నిర్వహించి, అర్హులైన రైతులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని చెల్పూరి రాము ప్రభుత్వాన్ని కోరారు.

టీచర్లకు ఏఐ ప్రత్యామ్నాయం కాదు

సెర్బియా అంతర్జాతీయ సదస్సులో డా. శ్రీరాములు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:





మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ గోసికొండ శ్రీరాములు.. సెర్బియా రాజధాని బెల్గ్రేడ్‌లో జరుగుతున్న అంతర్జాతీయ సామాజిక శాస్త్ర సదస్సులో పాల్గొన్నారు. ఈ నెల 24 నుంచి 26 వరకు యూనివర్సిటీ ఆఫ్ బెల్గ్రేడ్ ఆధ్వర్యంలో "విద్య కృత్రిమ మేధ (ఏఐ)" అనే ఇతివృత్తంతో ఈ సదస్సు జరుగుతోంది. దీనిలో భాగంగా నిన్న జరిగిన ప్లీనరీ సమావేశంలో "విద్యలో ఏఐతో డిజిటల్ విభజన తగ్గింపు వ్యూహాలు" అనే అంశంపై ఆయన ప్రసంగించారు. విద్యావ్యవస్థలో ఏఐని తీసుకువచ్చే ముందు ఉపాధ్యాయులకు దానిపై పూర్తి అవగాహన, శిక్షణ కల్పించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. ఏఐ అనేది బోధనను సులభతరం చేసే ఒక అధునాతన సాధనం మాత్రమేనని, అందరూ భయపడుతున్నట్లుగా అది ఎప్పటికీ ఉపాధ్యాయులకు ప్రత్యామ్నాయం కాలేదని ఆయన స్పష్టం చేశారు. టీచర్ల పరిపాలనాపరమైన పనులకు, సబ్జెక్టుపై లోతైన పరిజ్ఞానానికి ఏఐ ఎంతో మేలు చేస్తుందన్నారు.

జిల్లా కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బస్సు భాస్కర్ ను సన్మానించిన మున్సిపల్ చైర్మన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కాటన్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన బస్సు భాస్కర్ ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు చింతల శ్రీనివాస్, చందా రాజు, మాజీ కౌన్సిలర్ దిడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా సాయికృష్ణ

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా హుజూరాబాద్‌కు చెందిన నిమ్మటూరి సాయికృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు బిసి సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 30 మంది కన్వీనర్లతో కూడిన రాష్ట్రస్థాయి కమిటీలో సాయికృష్ణకు స్థానం లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 26న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే ఐలమ్మ 131వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, కమిటి బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా సాయికృష్ణ నియామకం పట్ల హుజూరాబాద్ రజక సంఘం పట్టణ అధ్యక్షుడు కొండపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొలిపాక శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొలిపాక సారయ్య, పోచయ్య, శంకర్, బోరింగ్ వెంకటరాజం, గోవు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, బిజెపి శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



జూపాక మైసమ్మ చెరువులో మొసలి కలకలం....

భయాందోళనలో గ్రామస్తులు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

మండల పరిధిలోని జూపాక గ్రామంలో ఉన్న మైసమ్మ చెరువులో మొసలి ప్రత్యక్షం కావడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. చెరువులో మొసలి సంచరిస్తోందన్న వార్తలతో రైతులు, పశువుల కాపరులు, గ్రామస్తులు బిక్కుబిక్కుమంటున్నారు.శుక్రవారం పశువులను మేపేందుకు చెరువు సమీపానికి వెళ్లిన కాపరులకు.. నీటిలోని తామర తుప్పల మధ్య భారీ మొసలి కనిపించింది. దీంతో భయాందోళనకు గురైన వారు వెంటనే వెనుదిరిగి గ్రామంలోకి వెళ్లి విషయం చెప్పారు. వాస్తవానికి గత రెండు రోజులుగా చెరువులో మొసలి ఉందన్న ప్రచారం జరుగుతోంది. అప్పట్లో కొందరు స్థానికులు చెరువు పరిసరాల్లో గాలించినప్పటికీ దాని ఆచూకీ దొరకలేదు. తాజాగా పశువుల కాపరులు కళ్లారా చూడటంతో ప్రచారం కాస్తా నిజమని తేలింది. దీంతో గ్రామస్తులంతా అప్రమత్తమయ్యారు. చెరువులో మొసలి సంచారం నిర్ధారణ కావడంతో అటువైపు వెళ్లేందుకు రైతులు, పశువుల కాపరులు జంకుతున్నారు. ముఖ్యంగా చెరువులోకి దిగే వారికి, నీటి సమీపంలోకి వెళ్లే పశువులకు ఎప్పుడేం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ప్రాణనష్టం జరగకముందే అటవీశాఖ అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వెంటనే చెరువు వద్దకు చేరుకుని మొసలిని సురక్షితంగా బంధించి, జనావాసాలకు దూరంగా ఉన్న సురక్షిత ప్రాంతంలో విడిచిపెట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



20వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల



పంపిణీ కార్యక్రమం మెట్‌పల్లి పట్టణంలోని 20వ వార్డులో ప్రారంభమైంది. వార్డు కౌన్సిలర్ మాసుల ప్రవీణ్ లబ్ధిదారులకు శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబం స్మార్ట్ రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత పారదర్శకంగా, సులభంగా అందించేందుకు ఈ కార్డులు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టండి

మల్లాపూర్, ప్రభాతవార్త :

రాఘవపేట చిట్టాపూర్ గ్రామాల మధ్య ఉన్న లింకు రోడ్డు గుంతల మయం కావడంతో మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ



నియోజకవర్గ ఇన్చార్జ్ వెలుమ కార్పోరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావుకు మండల కాంగ్రెస్ నాయకులు వినతిపత్రాన్ని అందించారు. శుక్రవారం మెట్పల్లి లోని పార్టీ కార్యాలయంలో కలిసి రాఘవపేట చిట్టాపూర్ గ్రామాల మధ్య లింక్ రోడ్డుకు నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపడితే ఇరు గ్రామాలకు సౌకర్యంగా ఉంటుందని కోరగా సానుకూలంగా స్పందించినట్లు రాఘవపేట కాంగ్రెస్ పార్టీ నాయకుడు నత్తిరామ్ తెలిపారు. ప్రజా సమస్యల పట్ల సత్వరమే స్పందిస్తున్న నర్సింగారావుకు రాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మదీనా మసీదులో అబూబకర్ సిద్దిఖ్ కు సన్మానం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించిన న్యాయవాది, ఏజిపి అబ్దుల్ ఆఫీజ్ కుమారుడు మహమ్మద్ అబూబకర్ సిద్దిఖ్ ను బర్కత్‌పురా మదీనా మసీదులో శుక్రవారం ఘనంగా సన్మానించారు. బర్కత్‌పురా యువజన సంఘం అధ్యక్షుడు మహమ్మద్ తమీజ్, మెట్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ ఖాజా అజీముద్దీన్ ఆధ్వర్యంలో సిద్దిఖ్ ను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అక్తర్ జానీ, మహమ్మద్ షాకత్, వ్యాపారవేత్త మహమ్మద్ ఖదీర్, ముఫ్తీ అబూబకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. సిద్దిఖ్ వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి ప్రజలకు సేవలందిస్తూ కుటుంబానికి, మెట్‌పల్లికి మంచి పేరు తీసుకురావాలని పలువురు ఆకాంక్షించారు.



చిన్నారులకు పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారంతోనే చిన్నారులకు ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్ యాస్మిన్ ఫిరోజ్ పాషా అన్నారు. కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో పోషణ అభియాన్‌లో కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి అవసరమైన పౌష్టికాహారం, సమతుల్య ఆహారం, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ గురించి తల్లులకు అవగాహన పెంపొందించుకోవాలన్నారు.పిల్లలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



తీసుకోవాలని, ఐరన్, కాల్షియం, ప్రోటీన్లు,ఇతర పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేయించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గంగ లక్షి్మ, అంగన్వాడీ టీచర్లు కనక లక్షి్మ, మాధవి, ఆశా వర్కర్ బాబాయి, చిన్నారుల తల్లులు

తాళ్ల రాంపూర్ గౌడ కుటుంబాల బహిష్కరణ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

వీడీసీల ఆకృత్యాలను అరికట్టాలి

తెలంగాణ రాష్ట్ర గౌడ రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అతికం రాజశేఖర్ గౌడ్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం తాళ్ళ రాంపూర్ లో 39 గౌడ కుటుంబాలను వి డి సి పేరు తో పలువురు బహిష్కరించారు అని వారిపై తీవ్ర కఠిన చర్యలు తీసుకునే విధంగా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర గౌడ రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అతికం రాజశేఖర్ గౌడ్ కోరారు.సమాజం ఆధునిక యుగం లో



పరిగెడుతున్న తరుణం లో బహిష్కరణ లు చేయడం బాధాకరమని సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉంది అని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో గౌడ కుటుంబాలు ఎంతో సేవ చేస్తున్నారు అని ఎంతో మందితో అన్యోన్యంగా మాట్లాడే గొప్ప జాతి గౌడ జాతి అని అటువంటి వారిపై ఇలా బహిష్కరణ వేయడం దుర్మార్గం అని అన్నారు. నిందితులపై విడిసి పై కఠిన చర్యలు తీసుకోవాలని దీనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మహా ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరేష్ గౌడ్ మహేష్ గౌడ్

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

లింగంపల్లిలో అనంతపద్మనాభ వ్రతం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో భాద్రపద శుక్ల చతుర్దశి సందర్భంగా అనంతపద్మనాభ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజలో భాగంగా కలశాన్ని ప్రతిష్ఠించి, అనంత పద్మనాభ స్వామిని ఆవాహన చేసి షోడశోపచార పూజలు నిర్వహించారు. పద్నాలుగు ముడులతో కూడిన ఎర్రని తోరాలను స్వామివారికి సమర్పించి భక్తులు పూజలు చేశారు.ఈ సందర్భంగా అనంతపద్మనాభ వ్రతకల్ప కథను భక్తులకు వివరించారు. శ్రీకృష్ణుడు ధర్మరాజుకు అనంత వ్రత మహిమను వివరించినట్లు, ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల కుటుంబంలో సుఖశాంతులు,



సౌభాగ్యం, ఐశ్వర్యం కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు.అనంతపద్మనాభ స్వామి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు. అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

రాజన్న ఆలయ విస్తరణ పనుల పరిశీలన.

వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వీటీడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులతో పాటు నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనుల పురోగతిని ఆర్అండ్బీ, ఆలయ అధికారులతో కలిసి పరిశీలించారు.ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్.. మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన సిబ్బందిని నియమించుకుని పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు.ఈ పరిశీలనలో ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, ఆర్అండ్బీ ఈఈ భీమ్లా నాయక్, ఆలయ ఈఈ రాజేష్, ఆర్అండ్బీ డీఈ శాంతయ్య, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్

సీఎం సభను విజయవంతం చేయాలి.

అభివృద్ధి పనులు, రాజన్న ఆలయ విస్తరణపై ప్రజలకు వాస్తవాలు వివరించాలి

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రభాత వార్త కోనరావుపేట

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్న భారీ సభ, ర్యాలీని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.శుక్రవారం కొనరావుపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొనిదిశ నిర్దేశం చేశారు కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలు ఆదరించి స్వచ్ఛందంగా వస్తారని ప్రతి ఊరిలో హనుమాన్ మందిరం ఏ విధంగా ఉందో ఇందిరమ్మ ఇల్లు కూడా ఉందన్నారు ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ పార్టీ ఉందన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కచ్చకాయలు ఎల్లయ్య సింగల్ విండో చైర్మన్ చేపూరి గంగాధర్. భాస్కరరావు. కిసాన్



సెల్ జిల్లా జగన్ మోహన్ రెడ్డి. మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఫిరోజ్ పాషా గొట్టే రుక్మిణి. సర్పంచులు ఉప సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



పేదోడి కల సొంతింటితో సాకారం.

.సర్పంచ్ నాగభూషణం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

పేదోడి సొంతింటి కల కేవలం ఇందిరమ్మ ఇండ్లతోనే సహకారం అవుతుందని సర్పంచ్ అప్పల నాగభూషణం అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో కొమ్ము పోశవ్వ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోరే పార్టీ అన్నారు. పలు సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్తూ, ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాట పడుతుందన్నారు. సంక్షేమం ఒక వైపు అభివృద్ధి మరో వైపు తో రాష్ట్రం అభివృద్ధి పతంలో ముందుకు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉరడి గంగయ్య, సూర ప్రశాంత్, బాస రామచంద్రం, బొడ్డు రమేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాస జనార్దన్, పంచాయతీ కార్యదర్శి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ధర్మపురిలో వైభవంగా గణపతి నిమజ్జనం



ధర్మపురి, ప్రభాతవార్త:

వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో ధర్మపురి పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గణపతి నిమజ్జన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. వివిధ గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన అనంతరం గణపతి విగ్రహాలను శోభాయాత్రగా నిమజ్జనానికి తరలించారు. శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నృత్యాలు చేస్తూ గణనాథుడికి వీడ్కోలు పలికారు. పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా సాగిన శోభాయాత్రలో భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేశారు. అనంతరం గోదావరి నదికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి గణపతి విగ్రహాలను నిమజ్జనం చేశారు. రాత్రి వేళలో మొదలైన నిమజ్జన కార్యక్రమం శనివారం ఉదయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ పక్షాన గోదావరి నది తీరంలో విద్యుత్ దీపాలను అలంకరించారు. అలాగే నంది విగ్రహం వద్ద ప్రత్యేక స్వాగత వేదికను ఏర్పాటు చేయగా, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక ఇసుక సంఘం వద్ద స్వాగత వేదికను ఏర్పాటు చేశారు.వేలాదిమంది భక్తులు పాల్గొని శోభయాత్రలను తిలకరించారు.



ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:

గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు. ధర్మపురిలో నిర్వహించిన గణపతి నిమజ్జన శోభాయాత్రలో మంత్రి పాల్గొని స్వాగత వేదిక వద్ద ప్రసంగించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన నిర్వాహకులు, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే వచ్చే ఏటా ధర్మపురి క్షేత్రంలో నిర్వహించనున్న పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. అనంతరం గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్, దేవస్థానం మాజీ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు

ఈనెల 30న కరీంనగర్‌కు సీఎం రేవంత్ రెడ్డి

అంగరంగ వైభవంగా స్వాగత ఏర్పాట్లు.

నూతన సమీకృత కలెక్టరేట్ ప్రారంభించనున్న ముఖ్యమంత్రి.

సర్ గడువును డిసెంబర్ వరకు పొడిగించాలి.

కరీంనగర్, ప్రభాత వార్త :

ఈనెల 30న కరీంనగర్ నగరంలో నూతనంగా నిర్మించిన సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన ప్రారంభోత్సవానికి, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న నేపథ్యంలో గురువారం డీసీసీ కార్యాలయంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోమున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్ర రాజశేఖర్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మడుపు మోహన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమావేశంలో మూడు కీలక ఎజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించి తీర్మానాలు ఆమోదించారు.ముఖ్యమంత్రి పర్యటన స్వాగత ఏర్పాట్లు:గత ప్రభుత్వం పదేళ్లుగా పెండింగ్‌లో పెట్టిన కలెక్టరేట్ భవనాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పూర్తి చేసి ప్రారంభించడం చారిత్రాత్మక ఘట్టమని నాయకులు కొనియాడారు. నగరంలోని 66 డివిజన్లలో కాంగ్రెస్ జెండాలు, తోరణాలతో శోభాయమానంగా అలంకరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు (6 గ్యారెంటీలు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రూ.500 కే సిలిండర్) ప్రతిబింబించేలా హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.సర్ గడువు పొడిగించాలి:సాఫ్ట్‌వేర్ లోపాల వల్ల సర్ ప్రక్రియలో తీవ్ర సమస్యలు వస్తున్నాయని, పేర్ల స్పెల్లింగ్‌లు తప్పుగా నమోదు కావడం వల్ల ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 50!! మందికి నోటీసులు కూడా అందలేదని, దీనివల్ల ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం



ఉన్నందున అక్టోబర్ 31తో ముగిసే సర్ గడువును డిసెంబర్ చివరి వరకు పొడిగించాలని డిమాండ్ చేశారు.28న కలెక్టరేట్ ధర్నా:ఓఫ్ ఎలక్షన్ కమిషనర్ వ్యవహార శైలికి నిరసనగా, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ పిలుపు మేరకు సెప్టెంబర్ 28న కరీంనగర్ కలెక్టరేట్ ముందు భారీ ధర్నా చేపడుతున్నట్లు వెల్లడించారు.పార్టీ సిద్ధాంతాలకే ప్రాధాన్యం:నాయకులు, కార్యకర్తలు ఏ ఒక్క వ్యక్తికో కాకుండా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకే కట్టుబడి పనిచేయాలని ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసి కరీంనగర్‌లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తి అని నిరూపించాలని అంజన్ కుమార్ కోరారు.ఈ సమావేశంలోకార్పొరేటర్లు గంట శ్రీనివాస్, గుమ్మడి రాజకుమార్, భాస్కర్ నాయక్, పార్వతుల మల్లేశం వరాల నర్సింగ్ నాయకులు రాచకొండ చక్రధర్ రావు, పత్తి మధుకర్ రెడ్డి, గంట కళ్యాణి , పొడిచేటి భూమయ్య ఆకుల ఉదయ్ కల్లపల్లి బాలరాజు, బోనాల శ్రీనివాస్ శ్రీధర్ రెడ్డి, కర్రె పావని, గడ్డం శ్రీనివాస్, మూల కృష్ణారెడ్డి, కోల గాని అనిల్, సాయిని తిరుపతి, పెంటశేఖర్,పడిశెట్టి భూమయ్య, జూపాక సుదర్శన్, కాశెట్టి శ్రీనివాస్, సత్తినేని శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



బాధితుల చెంతకు చల్మెడ



అనారోగ్యంతో ఉన్నవారిని పరామర్శించి.

. మృతుల కుటుంబాలకు చల్మెడ సానుభూతి

వేములవాడ రూరల్ ప్రభాత వార్త :

వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన సామ ఎల్లారెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.అదేవిధంగా బొల్లారం గ్రామానికి చెందిన జూల భారతి ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోవడంతో ఆమె ఆరోగ్య పరిస్థితిని చల్మెడ అడిగి తెలుసుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన బోరుగయ కాశీరామ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోసుకుల రవి, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, జంకే శ్రీనివాస్ రెడ్డి, పసుల అంజి, నాయకులు మెరుపుల కార్తిక్ రెడ్డి, శ్రవణ్, రమేష్, శ్రీనివాస్, గంగరాజు, సాయి, గోవర్ధన్, హన్మయ్య, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల సభను విజయవంతం చేయాలి.

.గ్రామాల వారీగా జన సమీకరణకు బాధ్యతలు..

ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయాలి

.కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

.వేములవాడ ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెల 30 వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభ, ర్యాలీని విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి పర్యటనను ప్రతిష్టాత్మకంగా తీసుకుని పెద్ద ఎత్తున ప్రజలను సభకు తరలించేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.శుక్రవారం వేములవాడ పట్టణంలో వేములవాడ అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమై సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. సభకు జన సమీకరణ, గ్రామాల వారీగా కేటాయించిన బాధ్యతలు, నాయకులు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.గ్రామాల వారీగా బాధ్యతలుసీఎం సభకు ప్రజలను తరలించే విషయంలో ఇప్పటికే గ్రామాల వారీగా బాధ్యతలు అప్పగించిన నాయకులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆది శ్రీనివాస్ సూచించారు. తమకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి, ఇచ్చిన మాటకు కట్టుబడి జన సమీకరణ చేపట్టాలని అన్నారు. నిర్ణయించిన సంఖ్యకు అదనంగా మరో పది మంది వచ్చేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.ప్రతి గ్రామం నుంచి సభకు వచ్చే ప్రజల విషయంలో నాయకులు ముందస్తు సమన్వయం చేసుకోవాలని, రవాణా తదితర అంశాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలను సభకు ఆహ్వానిస్తూ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించాలని తెలిపారు.ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలిసిరిసిల్లలో నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి సభ, ర్యాలీని విజయవంతం చేయడం ఒక్కరిదీ కాదని, పార్టీకి చెందిన ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యత తీసుకోవాలని ఆది శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తే భారీ సంఖ్యలో ప్రజలను సభకు తరలించవచ్చని తెలిపారు.జన సమీకరణపై మండల, జిల్లా కాంగ్రెస్ కమిటీలతో పాటు రాష్ట్ర స్థాయి కమిటీ కూడా సమీక్షి ంచే అవకాశం ఉందని చెప్పారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతను నిరక్ష ్య్ల చేయకుండా పూర్తి స్థాయిలో పనిచేయాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే సభ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. గ్రామాల వారీగా నాయకులు సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలను సమీకరించే పనిలో నిమగ్నమవుతున్నారు. వేములవాడ అర్బన్ మండల పరిధిలోనూ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించేందుకు నాయకులు కార్యాచరణ రూపొందిస్తున్నారు.సీఎం పర్యటనను విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆది శ్రీనివాస్ కోరారు. సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

చందుర్తి : ప్రభాతవార్త

అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ గృహాలను మంజూరు చేస్తామని. వేములవాడ నియోజకవర్గాన్ని గుడిసె రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష ్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.చందుర్తి మండలంలో గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన 50 మంది!!!కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..అనంతరం 78 మంది లబ్ధిదారులకు 24 లక్షల 12 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈనెల 30వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన సందర్భంగా సన్నాహక సమావేశంలో పాల్గొని దిశ నిర్దేశం చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ !!!పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్ల పథకం నిలుస్తుందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.నియోజకవర్గంలో అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు గతంలో కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, ప్రస్తుతం కూడా అర్హత కలిగిన వారికి ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. గంగిరెద్దుల కాలనీలోని పేద కుటుంబాలకు కూడా ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.ఇళ్ల మంజూరు పొందిన లబ్ధిదారులు నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని పక్కా ఇళ్లలో గౌరవంగా జీవించే పరిస్థితిని కల్పించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గుడిసెల్లో నివసించే పేద కుటుంబాలకు పక్కా ఇళ్లను అందించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించింది.గత ప్రభుత్వం అమలు చేసిన పథకాల్లో ప్రజలకు ఉపయోగపడే పథకాలను ఏ ఒక్కదానినీ రద్దు చేయకుండా కొనసాగిస్తూ, కొత్త సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేస్తున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని రోపించారు. అయినప్పటికీ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు ప్రయోజనం చేకూరేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని అన్నారు.రాజన్న ఆలయ అభివృద్ధిపై మాట్లాడుతున్న కొందరికి ఆలయ విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాల మధ్య ఉన్న తేడా కూడా తెలియదని విప్ విమర్శించారు. గతంలో రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో చేపట్టిన పనులు, ప్రస్తుతం

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించాలని సూచించారు.శివుడితో ఆటలు ఆడిన కేసీఆర్, కేటీఆర్ ఇప్పుడు ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు అంటూ ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ప్రజలతో మమేకమై పనిచేస్తున్న ప్రస్తుత ప్రభుత్వానికి, గత పాలనకు మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచిన రోజునే పదవిని ప్రజలకు అంకితం చేశానని ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా ప్రతినిధి పదవి హోదాకు చిహ్నం కాదని, ప్రజలకు సేవ చేసే బాధ్యత అని పేర్కొన్నారు. గత పాలకుల మాదిరిగా పదవులను హోదా కోసం ఉపయోగించకుండా, ప్రజల సమస్యల పరిష్కారానికి పనిచేస్తున్నానని అన్నారు.గత పదేళ్లలో పెండింగ్‌లో ఉన్న అనేక పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యుత్ రంగంలో కూడా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.వేములవాడ నియోజకవర్గ పరిధిలోని 13 ప్రాంతాల్లో సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆది శ్రీనివాస్ తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని చెప్పారు.పేదల సంక్షేమం, ఇళ్ల నిర్మాణం, విద్యుత్, రహదారులు, ఆలయ అభివృద్ధి, ఇతర మౌలిక వసతులపై ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని ఆది శ్రీనివాస్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్. ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కుముకుంద రెడ్డి. సర్పంచులు పులి సత్యం. బొజ్జ మల్లేశం. దూది మనిషా శ్రీనివాసరెడ్డి. దేవరాజు. అవారు రమేష్. చిలుక బాబు .బొడిగే లావణ్య అనిల్.మార్కెట్ కమిటీ చైర్మన్ చేలు కల తిరుపతి. సింగిల్ విండో చైర్మన్లు గసికంటి ప్రభాకర్. ఎగోలపు శ్రీనివాస్ . తాసిల్దార్ భూపతి. ఎంపీడీవో రాద. మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ నాయకులు చింతపంటి రామస్వామి. ఇందూరి మధు. సంతపురి బాలు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు. లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వెరిఫికేషన్..

అర్హులైన వారికే సంక్షేమ ఫలాలు..

గ్రామ సర్పంచ్ తోగిటి సత్తమ్మ, ఎంపీడీవో భీమేష్.



జీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కండ్లపల్లి గ్రామంలో ప్రభుత్వం రెండో విడత కింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు పక్కాగా నిర్వహించారు. మండల పంచాయతీ అధికారి (ఎంపీడీవో) భీమేష్, పంచాయతీ కార్యదర్శి సురేష్ ల ఆధ్వర్యంలో ఈ పరిశీలన కార్యక్రమం నిబంధనలకు లోబడి సాగింది. ఈ సందర్భంగా నాయక గూడెంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులను నేరుగా కలసి, వారికి పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఇండ్లు నిర్మించుకోనున్న స్థలాలను అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమేష్, సర్పంచ్ తోగిటి సత్తమ్మ, నాయకుడు సురేందర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అర్హులైన నిరుపేదలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు. ఇండ్లు అవసరం ఉన్నవారే నిర్మాణాలు ప్రారంభించాలని, అనవసరంగా పరిమాణం (సైజు) పెంచుకొని ఆర్థికంగా ఇబ్బంది పడకూడదని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి, ప్రభుత్వ సహాయాన్ని పొందాలని స్పష్టం చేశారు.తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడానికి కృషి చేసిన జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు నాయక గూడెం నివాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తమకు అండగా నిలిచిన సర్పంచ్ తోగిటి సత్తమ్మ., ఉప సర్పంచ్ ఏనగంటి రమేష్, నాయకులు సురేందర్, వార్డు సభ్యులు గోపి రాజం , తో పాటు సహకరించిన అధికారులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ పాత్ర కీలకం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో గత 80 సంవత్సరాలుగా స్టేట్ టీచర్స్ యూనియన్ కృషి చేస్తున్నదని జిల్లా విద్యాధికారి కే రాము అన్నారు .. స్టేట్ టీచర్స్ యూనియన్ ఆవిర్భవించి 80 సంవత్సరాలు గడుస్తున్న శుభ సందర్భంగా హైదరాబాదులోని శుభం గార్డెన్, నాగోల్ లో నిర్వహించబోతున్న 80 వసంతోత్సవ కార్యక్రమ పోస్టర్ను శుక్రవారం డిఈఓ ఆవిష్కరించారు.. అనంతరం డిఇఓ మాట్లాడుతూ దేశంలోనే సుదీర్ఘ పోరాట ప్రస్థానం కలిగిన ఏకైక ఉపాధ్యాయ సంఘం ఎస్టీయు అని, స్వాతంత్రం కంటే ముందు ఏర్పడి ఇప్పటివరకు ఉపాధ్యాయ సమస్యలు ఎన్నో పరిష్కరించిన ఘనత కేవలం ఎస్టీయు మాత్రమే నని కొనియాడారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్, జిల్లా అధ్యక్షులు బైరం హరికిరణ్ మాట్లాడుతూ ఈనెల 27న ఆదివారం నాగోల్ లోని శుభం గార్డెన్లో జరిగే 80 వసంతోత్సవాల కార్యక్రమానికి ముఖ్య మంత్రి, ఉపముఖ్యమంత్రి, ఇతర మంత్రులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.. అక్కడ మీకు మానిటరింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్టీయు జిల్లా, మండల నాయకులు జోగ రవి, నంద్యా నాయక్, బండి శ్రీనివాస్, విష్ణు, మురళి నరేందర్ , తిరుపతిరెడ్డి, గంగాధర్, రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నైపుణ్య శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఉచిత నైపుణ్య శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లాలోని ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉపాధి,స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే లక్ష్యంతో తెలంగాణ షెడ్యూల్డ్ కాస్ట్స్ కోఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్,జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం చైర్మన్ బి.సత్యప్రసాద్ తెలిపారు.ఏఎఫ్సీ ఇండియా లిమిటెడ్ సౌజన్యంతో ఈ నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని,జిల్లా వ్యాప్తంగా మొత్తం 350 మంది అర్హులైన ఎస్సీ యువతీ యువకులకు ఈ శిక్షణ ఇవ్వడానికి ప్రతిపాదించినట్లు ఆయన వెల్లడించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ యువతకు రెండు ప్రత్యేక విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు.స్వయం ఉపాధి వ్యాపార రంగాలపై ఆసక్తి ఉన్నవారి కోసం ఖిఎంటర్ప్రెన్యూర్ షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ఖి కోర్సును అందుబాటులోకి తెచ్చారు.ఈ కోర్సులో 210 మందికి అవకాశం కల్పించనుండగా,శిక్షణ వ్యవధి 8 రోజులుగా నిర్ణయించారు.ప్రాథమిక పరిజ్ఞానం ఉన్న అభ్యర్థులు ఈ ఈడీపీ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.మరొకవైపు, సాంకేతిక రంగానికి అనుబంధంగా ఖిడొమెస్టిక్ ఐటీ హెల్ప్డెస్క్ అటెండెంట్ఖి కోర్సులో 140 మందికి శిక్షణ అందించనున్నారు.ఈ కోర్సు వ్యవధి 94 రోజులు కాగా,పదో తరగతి,ఇంటర్మీడియట్ లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.ఈ రెండు శిక్షణా తరగతులు జగిత్యాలలోని ఏఎఫ్సీ శిక్షణ కేంద్రంలోనే నిర్వహించబడతాయి.జిల్లాలోని అర్హత,ఆసక్తి ఉన్న ఎస్సీ నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. శిక్షణ పొందేందుకు ఆసక్తి గల అభ్యర్థులు తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ ఖిభవితఖి అధికారిక ఆన్లైన్ పోర్టల్ టీజీఎస్సీభవిత.సీజీజీ.గోవ్.ఇన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

ధర్మారంలో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ధర్మారం గ్రామంలో గణేష్ నిమజ్జన మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగింది.గణపతి నిమజ్జనానికి ముందు మండపం వద్ద బొజ్జ గణపయ్యకు నిర్వాహకులు, భక్తులు ప్రత్యేక పూజలు సమర్పించి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం స్వామివారి దివ్య ప్రసాదమైన లడ్డూకు వేలం పాట నిర్వహించగా భక్తులు ఉత్సాహంగా పాల్గొని దక్కించుకున్నారు.పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారి విగ్రహాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా అంగరంగ వైభవంగా శోభాయాత్రగా తీసుకెళ్లారు.భక్తుల జయజయధ్వానాలు, ఆధ్యాత్మిక కోలాహలం నడుమ స్థానిక గ్రామ చెరువులో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అనాథ వృద్ధులకు అండగా లీగల్ సర్వీసెస్ అథారిటీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తారక రామారావు నగర్లోని శ్రీ గాయత్రి విశ్వకర్మ అనాథ వృద్ధుల ఆశ్రమంలో శుక్రవారం లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబ్ జడ్జి సరిత మట్ట ఆశ్రమవాసుల వద్దకు స్వయంగా వెళ్లి వారి ఆరోగ్యం,యోగక్షేమాలను ఆరా తీశారు. వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను ఓపిగ్గా విని,వారికి ఏవైనా న్యాయపరమైన చిక్కులు లేదా ఇతర ఇబ్బందులు ఉంటే వెంటనే లీగల్ సర్వీసెస్ అథారిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు.వృద్ధుల హక్కులు,ఉచిత న్యాయ సేవల లభ్యతపై వారికి విస్తృతంగా అవగాహన కల్పించారు.అనంతరం ఆశ్రమ వాసులకు పండ్లు పంపిణీ చేశారు.సమాజంలో ఆసరా లేని వృద్ధులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్,ఆశ్రమ నిర్వాహకులు టి.వి. సూర్యం, ముమ్మడి నాగభూషణం, కార్యాలయ సిబ్బందిపాల్గొన్నారు.

అంగన్వాడీ నియామకాల్లో అవకతవకలేనా?

రాజకీయాలకు అతీతంగా జరుగుతున్నాయా..?

పద్ధతి ప్రకారమే ఎంపిక చేస్తున్నారా?

రాయికల్ ప్రభాతవార్త: అంగన్వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అర్హత, స్థానికత, రిజర్వేషన్ తదితర నిబంధనల ఆధారంగా నియామకాలు చేపడుతున్నారా? లేక రాజకీయ ఒత్తిళ్లు, పలుకుబడికి ప్రాధాన్యం ఇస్తున్నారా? అనే చర్చ స్థానికంగా జరుగుతోంది.అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల నియామకాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది. అభ్యర్థుల అర్హతలను పారదర్శకంగా పరిశీలించి, మెరిట్, రిజర్వేషన్, స్థానికత తదితర నిబంధనలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక ప్రక్రియ నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.నియామక ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యానికి తావులేకుండా అధికారులు వ్యవహరించాలని, అభ్యర్థుల వివరాలు, ఎంపికకు సంబంధించిన ప్రమాణాలను స్పష్టంగా వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరిగితే సంబంధిత అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.నియామక ప్రక్రియపై సమగ్రంగా పరిశీలించి, ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పారదర్శకంగా ఎంపికలు చేపట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

లక్కీ డిప్లో గణేశ్ లడ్డూను దక్కించుకున్న న్యాయవాది

జగిత్యాల,అర్బన్ ప్రభాతవార్త:

విశ్వ శ్రీ యూత్ ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ వెనుక భాగంలో శ్రీ ఆది శంకరాచార్య రూపంలో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో లక్కీ డిప్ ద్వారా స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని న్యాయవాది గుంటి జగదీశ్వర్ దక్కించుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై యూత్ అసోసియేషన్ సభ్యులతో కలసి విజేత జగదీశ్వర్కు లడ్డూను అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమింద్ల వాణి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందయ్య తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో,భక్తిశ్రద్ధలతో నిర్వహించిన విశ్వ శ్రీ యూత్ సభ్యులను అభినందించారు.లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న న్యాయవాది జగదీశ్వర్కు ఎమ్మెల్యేతో పాటు పాల్గొన్న ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు,స్థానిక నాయకులు,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.